7-000112/

RENUKA
BOOK BINDING WORKS
XEROX CENTRE
SRT 22, Street No. 5,
Jawaharnagar, RTC X Roads.,
Hyd - 20 Ph : 7600697

18th June, 1962
(Monday)
28th Jyaishtha 1884 S.E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS


| | Page |
|---|---|
| [illegible] | 1 |
| ...s of the House [illegible] | |
| [illegible] | 2 |
| [illegible] laid on the Table of the House [illegible] | |
| [illegible] (Lease, Rent and Eviction) [illegible] | |
| [illegible] | 24 |
| [illegible] | 24 |

CONTENTS—Contd.

... ssed by the Andhra Prades ...

... of the Southern Rai ... Cont ...

... of the Southern Rai ...

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES.

## OFFICIAL REPORT.

*Thirteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 18th June, 1962.*

*The House met at Four of the Clock.*

**(Mr. Speaker in the Chair)**

### MEMBER SWORN

*Mr. Speaker* :—Hon. Sri K. V. Reddy, newly elected member from Bodhan constituency will please take his oath or affirmation.

(Sri K. V. Reddy took his oath).

### BUSINESS OF THE HOUSE.

*Mr. Speaker* :—Hon. Members: It is nearly two months and 20 days since we last met. As you are all aware, the last sitting was a very short one and many of you had no opportunity of displaying your talents or knowledge. However, the Press in its review of the proceedings and the public in general have given a very good account of the proceedings and all the credit goes to you. The present sitting is going to be a fairly long one and we have got before us very heavy business. A number of important Bills are also coming up for consideration. Perhaps, we will be obliged to sit till the end of July, 1962. I trust that all of you will contribute your very best and make the proceedings of this House lively and interesting, and if I may say so, very engrossing.

Now let us take up questions.

## (ORAL ANSWERS TO QUESTIONS.)

### GODAVARI-KRISHNA RIVER WATER DISPUTE.

1—

*12. (S) Q.—*Sri Tenneti Viswanatham* (*Madugula*):—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether this Government have received a copy of the request made by the Mysore State to the Central Government asking that the Godavari-Krishna River Water dispute may be referred to a Tribunal under the Inter-State River Waters Disputes Act:

(*b*) if so, what are its contents; and

(*c*) will a copy of the same be placed on the Table of the House?

*The Chief Minister* (*Sri N. Sanjeeva Reddy*):—

(*a*) No, Sir.

(*b*) & (*c*): Do not arise.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అవి తెప్పించడానికి యత్నించేశారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— అసలు తెలియదు, పత్రికలలో చదువుకోవడం తప్ప. ఇంతవరకు పత్రికలలో వార్తలనుచూచి తెప్పించాలనుకోలేదు. కాని, అవసరం వుంది అనుకుంటే తెప్పించవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అది పత్రికలలోని వార్త కాదు. మార్చి 15 వ తేదీన Joint session లో మైసూరు గవర్నరుగారి speech (address) లో వున్నది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ఔను. కాని వారు ఇండియా గవర్నమెంటుకు వ్రాసుకున్నారో ఏమో, తెలియదు. అసెంబ్లీలో వారు స్పీచ్ తప్ప ఇండియా గవర్నమెంటుకు వ్రాసినట్లు అక్కడనుంచి గాని మైసూరునుంచిగాని మనకు వార్త రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— మైసూరు ప్రభుత్వం వ్రాయడం, ఆ తరువాత River Boards ద్వారా విమర్శించ దలచుకున్నాము. కనుక Tribunal కు పంపనక్కరలేదని return చేయడం జరిగిన సంగతి ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— Official గా తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Unofficial గా తెలుసా?

(No Answer)

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Central Government వారు Tribunal కావాలనే application ను entertain చేసినట్లయితే మనం వెంటనే గుల్హాటీ కమీషను stop చేయడానికి చర్య తీసుకోవలసి వుంటుంది. అందుకోసమే యీ ప్రశ్న వేశాను. కాబట్టి ముఖ్యమంత్రిగారు కొంత శ్రద్ధవహిస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ఆ విషయం గురించి గోపాలకృష్ణయ్యగారికి సమాధానం చెప్పాను. వారు అనుకొనేది నిజమైతే గుల్హాతీ కమీషను further enquiry తప్పకుండా నిల్పవలసి వచ్చేది. ఇప్పుడు Tribunal కు పంపడానికి వారు అంగీకరించలేదు కాబట్టి గుల్హాతీ కమీషను పని continue చేస్తోంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అంగీకరించలేదని official గా మనకు వార్త వచ్చిందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—మీరు కోరినట్లుగాని, వారు అంగీకరించినట్లుగాని మనకు వార్త ఏమీరాలేదు. మనం తెల్సుకోవాలంటే తెల్సుకోవచ్చు. దానివల్ల మనకు advantage గాని ఫలితంగాని వుందనుకొంటే తెల్సుకోడానికి నాకు ఆక్షేపణ లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— తెల్సుకొన్నట్లయితే గుల్హాతీ కమీషను రిపోర్టు వచ్చిన తరువాత మనం ఏమి చర్య తీసుకోవాలో ఆలోచించడానికి అవకాశం వుంటుంది. అందుచేత ఆ యత్నం చేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ఆలోచిస్తాను.

CASES DETECTED BY ANTI-CORRUPTION BUREAU.

2—

* 440 Q.—*Sri V. Visweswara Rao (Mylavaram), Sri P. Rajagopa, Naidu, (Tavanampalle), Sri K. Romachandra Reddy (Ramannapeta)l Sri A. P. Vajravelu Chetty, Kuppam. Sri Mohd. Ismail (Samalkot) and Sri K. Rajamallu (Chinnur)*:—Will hon. the Chief Minister be pleased to state:

the number of cases detected and investigated after Anti-Corruption Bureau was formed?

*Sri N. Sanjeeva Reddy.*—In addition to 32 cases in which traps were successfully laid by the Anti-corruption Bureau, 494 cases came to the attention of the Anti-Corruption Bureau of which 170 cases were investigated by it.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఎన్ని కేసులు ఈ ట్రిబ్యునల్ ముందు విచారణలో వున్నాయి? వాటి పర్యవసానం ఏమిటి?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— Tribunal ముందు ఎన్ని వున్నాయో యిప్పుడు definite గా చెప్పలేను. కొన్ని preliminary enquiry లోను, కొన్ని final enquiry లోనూ వున్నాయి. కొన్నిటిని గురించి ప్రభుత్వానికి రిపోర్టులు వచ్చాయి. వేరువేరు stages లో వున్నాయి. అందువల్ల ఏ case ఏ stage లో వుందో యిప్పుడు చెప్పలేను. A separate question may be put.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—Action ఏమైనా తీసుకున్న కేసులు వున్నాయా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— తీసుకొంటున్నారు. As and when the enuiries completes the Tribunal also gives their opinion. Further గా

details కావాలంటే I will have to request for a separate question. వారు అడిగిన దానికి rough గా యిది information.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్):— మంత్రులు Government servants కారు. వారికి వ్యతిరేకంగా Charges వస్తే enquiry చేయడానికి authority ఏదైనా వున్నదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— Legislature వున్నది. తరువాత ప్రజలున్నారు.

శ్రీ వి. రామచంద్రరావు:— గవర్నమెంటు Official గా ఏదైనా constitute చేసినదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— Official గా constitute చేసినది లెజిస్లేచరే. శాసన సభ్యులందరూ చేరి ప్రభుత్వాన్ని తీసేయడానికి అధికారం వున్నది. ఇదే constitutional గా వున్నది.

శ్రీ వి. రామచంద్రరావు:— ప్రభుత్వం ఏర్పాటు చేసినదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ప్రభుత్వాన్ని తీసేయడానికి మంత్రులను తీసేయడానికి Constitutional గా హక్కు వున్నది. అంతకంటే బలమైన హక్కు గౌరవ సభ్యులకు యివ్వగలిగింది ఏదీ లేదు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట):— పూర్తిగా విచారణ చేసి శిక్షించబడినవి ఎన్ని ఉన్నాయి?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— A separate question may be put. ఆరు తక్కువ 500 కేసులున్నాయి. వాటినన్నింటిని గురించి చెప్పడం కష్టం. ఎన్నింటిలో శిక్షించారు, ఎన్ని విచారణలో వున్నాయి ఈ విధంగా ప్రత్యేకంగా అడిగితే specific గా ఏ స్టేజిలో వున్నాయో భోగట్టా తెప్పిస్తాము.

### ADMINISTRATIVE REFORMS COMMITTEE.

3—

*441 Q.—*Sri V. Visweswara Rao and Sri Md.Ismail.* (*Samalkot*) Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether the Government have decided to implement the recommendations of the Administrative Reforms Committee ; and

(*b*) if so, the recommendations implemented and those yet to be implemented ?

*Sri N. Sanjeeva Reddy* :—(*a*) and (*b*): Yes, Sir, as far as practicable. Already about 62 out of 91 recommendations have been considered and the Departments of Secretariat concerned are taking action to implement the decisions on them. The remaining recommendations will also be taken up soon.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— Out of 91 consideration లో వున్నవి 62 అన్నారు. అంటే, అసలు ఎంతవరకు ఇంప్లిమెంట్ చేసారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— కన్సిడరేషన్ అంటే – కొన్ని రిజెక్టు చేస్తారు; కొన్ని accept చేస్తారు. వాటిలో కొన్ని ఇంప్లిమెంటు చేస్తారు. కొన్నింటిలో delay కావచ్చు. Details లోనికి పోవాలంటే it takes time.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు):—ఈ రికమెండేషన్లలో కొన్ని consider చేసారని, కొన్ని accept చేసారని, కొన్ని reject చేసారని అన్నారు. Administrative Reforms Committee చేసిన రికమెండేషన్లలో ఏవేవి ప్రభుత్వం consider చేసినది, వేటిని reject చేసినది, వేటిని ఇంప్లిమెంట్ చేయదలచుకున్నది స్టేటుమెంటు రూపంగా టేబిల్ మీద పెడతారా?

*Sri N. Sanji a Reddy*:— I think so, If you want. Instead of answering every question, I think I will place the information on the Table of the House.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:—ఈ కమిటీ ప్రధానంగా చేసినవి రెండు రికమెండేషన్లు ఉన్నాయి. సెక్రెటేరియటును డైరక్టరేటులను merge చేయాలనేది ఒకటి. తెలంగాణా, ఆంధ్ర అధికారులలో వుండే తేడాలను సరిచేయాలనేది ఒకటి, వాటి విషయంలో ఏ మైనా చేసారేమో చెప్పగలరా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:— Deputy Leader of the opposition అడిగినట్లు, when I am prepared to place the whole information on the table of the House, మిగిలిన questions అవసరం లేదనుకుంటాను. ఆ information అంతా table మీద పెట్టడానికి నేను ఒప్పుకున్నాను. కాబట్టి we can go to next question అనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:— టేబిలు మీద ఇన్ఫర్మేషన్ పెట్టినా, ప్రశ్న వేయడానికి అవకాశం ఉండదు. ఈ రెండు ముఖ్య రికమెండేషన్లపై ఏమి చేసారో discussion allow చేస్తారా ?

*Sri N. Sanjiva Reddy*:—I do not know, Sir. I am not in a position to answer that because no decision has been taken about it.

*Mr. Speaker*:—Government are prepared to furnish any details. If you want you may put a separate question.

RE ORGANISATION OF THE PUBLIC WORKS DEPARTMENT.

* 442 Q.—*Sri V. Visweswara Rao* :—Will hon. the Chief Minister pleased to state:

whether the Government considered the recommendations of the .dministrative Reforms Committee regarding the reorganisation of the ublic Works Department and taken any decision regarding their nplementation ?

*Sri N. Sanjeeva Reddy.*—Not yet Sir, ఆ ఇన్ఫర్మేషన్ టేబిలుపై పెట్టినప్పుడు ఇదికూడ అందులో వస్తుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఇది particular question కాబట్టి చెప్పండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఈ విషయంలో కూడా రికమెండేషన్లు చేసారు. డిపార్టుమెంటు separate చేయాలని - Final decision ఏమి తీసుకున్నారనేది కమిటీ రిపోర్టు మీ ముందుకు వచ్చినపుడు ప్రభుత్వం ఏమి accept చేసారో, అవన్నీ details ఇస్తాము; ఇపుడు అంతకు మించి ఇవ్వడానికి లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఇంతకు ముందు వచ్చినది General question. P. W. D. గురించి particular గా......

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ఇంకా చెప్పాలంటే Government consideration లో ఉంది.

## 'WHITE PAPER' ON TELANGANA SERVICES

5—

*457 Q.—*Sri K.L. Narasimha Rao* (*Yellandu*) :—Will hon. the Chief Minister be pleased to state:—

The action taken by the Government on the Report of the Sub-Committee on "White Paper" on Telangana Services?

*Sri N. Sanjiva Reddy*:—It is presumed that the hon. Member is referring to the Supplementary Report on Telangana Services sent to Government by the Sub-Committee of the Andhra Pradesh Regional Committee before it was adopted by the Andhra Pradesh Regional Committee. If this is so, the hon. Member is informed that para-wise comments of Government on the entire report containing discussions on the A.T.A. Rule, equation of posts, replacement of non-mulkis appointed to posts reserved for mulkies, appointment of a High Power Body, and a number of other matters, have been sent to the Andhra Pradesh Regional Committee in letter No. 1320/GAD/RC/61-4, dated 16-8-1961.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—White paper మీద సబ్ కమిటీ ఇచ్చిన third report లో సీనియారిటీ లిస్టులు prepare చేయడంలో ఉద్యోగాలను equalise చేయడంలోను fixation విషయంలోను అన్యాయం జరిగిందని స్పష్టంగా చెప్పారు. అది యధార్థమని ప్రభుత్వం గుర్తించిందా? గుర్తిస్తే వాటిని సవరించడానికి ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ప్రభుత్వం వారు దానిని 16-8-1961 తేదిన వెనుకకు పంపారు. తరువాత రిజినియల్ కమిటీ నుంచి ప్రభుత్వం ఇచ్చిన parawise comments మీద ఏమీ రాలేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—జి. వో. 426 ప్రకారం 1958 నవంబరు నుంచి 1961 నవంబరు వరకు తెలంగాణా ఉద్యోగులు ప్రమోట్ అయితే వారి స్కేల్సు fix చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేసారు...

*Sri N. Sanjiva Reddy*:—A separate question may be put, sir.

*Mr. Speaker*:—The report ofcourse has been sent back to the Regional Committee for its consideration. After the Regional Committee's Report is received again, Government may take some action.

శ్రీ కె. ఎల్. నరసింహారావు.—ఆట నిజమేనండి, జి. వో. ప్రకారం వేతనాలను fix చేయడంలో ఆ కాలంలో ప్రమోట్ అయిన వారికి fix కాలేదు. వాటిని decide చేయడం గురించి ఏమి చేసారని ...

మిస్టర్ స్పీకర్:—ఏ చర్య తీసుకున్నట్లు లేదు. వాపస్ పంపివుంటారు.

ADDITIONAL TAXATION DURING THE THIRD FIVE YEAR PLAN.

6—

* 105 Q.—*Sri P. Rajagopal Naidu* (Put by Sri G. Latchanna) (Sompeta) :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(*a*) the probable amount to be raised as additional taxation during the Third Five-Year Plan period in view of the grant to be received by our State from the Central Government as per the recommendations of the Third Finance Commission ?

*The Minister for Finance and Co-operation* (Sri K. Brahmananda Reddy):—

The probable amount to be raised from the additional taxation during the Third Plan period is estimated to be of the order of Rs 45.00 crores.

The additional amount estimated to be received as a result of the recommendations of the Third Finance Commission will be expended largely to meet the additional commitments undertaken by the State Government on certain items viz. enhancement of emoluments, maintenance charges etc., amounting to Rs. 36.34 crores which were not foreseen at the time of assessment of the resources available for financing the State's Third Five Year Plan:

The central grant expected as a result of the recommendations of the Third Finance Commission is primarily meant to meet the above additional commitments, and not for reducing the additional taxation contemplated during the Third Plan period.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— 48 కోట్లు అంటున్నారు, Cabinet decision 56 కోట్లవరకు పెంచుతామని నిర్ణయించారట. ఈ జవాబు పాత జవాబా, latest జవాబా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 56 కోట్లకు పెంచాలని Cabinet decision తీసుకున్నట్లు నాకు తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— చేయలేదంటే చెప్పండి. పత్రికలలో వచ్చింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నేను చెప్పింది 45 కోట్లు.

శ్రీ టి. నాగిరెడ్డి :— మంత్రిగారి సమాధానం బట్టి మూడవ ప్లాన్ finalise అయినతరువాత క్రొత్తగా additional commitments వచ్చినట్లు అందుకే కేంద్రప్రభుత్వం ఇవ్వబోతున్న additional money spend [illegible]

న్నట్లు స్ఫురిస్తున్నది. ఆ additional commitments ఏవో వివరంగా చెబితే మంచిదనుకుంటాను.

*Sri K. Brahmananda Reddy* :—The details are as follows:—

| | Rs. in Crores. |
|---|---|
| Loss of revenue from motor vehicles tax 1952, as a result of invalidation of the Act by the Supreme Court of India. .. .. | 4.40 |
| Commitment on account of increase of emoluments to village officers, 1961–62 (2 months) and from 1962 to 1966. | 3.30 |
| Commitment on account of merger of D.A. with pay, retirement benefits and certain adjustments in the pay scales of N.G Os. from 1961-62 to 1965-66. .. .. | 12.92 |
| Increased maintenance grant for second plan schemes etc. of the Education Department. .. .. .. .. | 10.00 |
| Additional maintenance grant for Highways Department. . .. .. | 5.69 |

శ్రీ టి. నాగిరెడ్డి :-- అధ్యక్షా! మూడవ పంచవర్ష ప్రణాళికను రూపొందించినప్పుడు Additional commitments ఉంటాయని ప్రభుత్వానికి తెలియదా? Additional commitments అన్నవన్నీ తరువాత నే ఏర్పడినవా? ఏదో ఒకటి రెండు అంశాలు Motor Vehicles Taxation ను సుప్రీంకోర్టు రద్దు చేసినందువల్ల అకస్మాత్తుగా పడివుండవచ్చు. అదేవిధముగా మరొకటి జరుగవచ్చు. కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో కొంత అమలు జరిగిన స్కీములకు తప్పని సరిగా మూడవ ప్రణాళికలో ఖర్చవుతుందని ప్రభుత్వానికి తెలియదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— తెలియక కాదు. మొట్టమొదట 4.0 కోట్లు సుప్రీంకోర్టు డెసిషన్ వల్ల arise అయినది. Village Officer's emoluments క్రిందటి సంవత్సరాంతంలో పెంచాము. మొట్టమొదట ఆ ప్రశ్న ఉత్పన్నం కాలేదు. తమరు మూడవప్లాను ఎప్పుడు సెటిలయిందో ఆలోచించాలి. సెటిలయి సుమారు రెండు సంవత్సరా లయింది. అప్పుడు ఈ అంశాలు వస్తాయనుకోలేదు, D. A. Merger కూడా 1961 సంవత్సరాంతంలో చేయబడింది. ఇందులో ఏ item కూడా రెండు సంవత్సరాల క్రితం ప్లాను తయారు చేసినప్పుడు తీసుకోడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— గ్రామోద్యోగులకు ఎక్కువ జీతాలు యివ్వదలచుకోలేకపోవడంవల్ల మొట్టమొదట ప్లాను తయారు చేసినప్పుడు అనుకోకపోవచ్చు. కాని విద్యకు సంబంధించిన స్కీములకు రెండవ ప్రణాళికలో ఖర్చుపెట్టడం అయిన తరువాత మూడవ ప్రణాళికలో ఆ ఖర్చు continue అవుతుందని ఎట్లా తెలియకుండా పోతుంది? పదికోట్ల రూపాయలు ఫైనాన్సు కమీషనుద్వారా వచ్చే [illegible]న్ని మూడవ ప్లానులో ఏమాత్రం ఉపయోగపడకుండా మూడవప్లాను ఎ[illegible]కు కూర్చున్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వివరాలు కావాలంటే నాదగ్గర ఫిగర్సు ఉన్నాయి. It is a long note relating to education. కావాలంటే సప్లయి చేస్తాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— సప్లయి చేయించండి.

శ్రీ జి. లచ్చన్న:— మూడవ ప్రణాళికలో additionol commitment 35 కోట్ల రూపాయలలో ఎంతో వస్తుంది. దానికి 47 కోట్లు కాక అదనంగా taxation ఉంటుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అడిగిన ప్రశ్న ఏమంటే ఫైనాన్సు కమీషను కొంత benefit యిచ్చింది. నాలుగేళ్ళకు 29 కోట్లో ఎంతో వస్తుంది. That is not available for plan resources on account of the increased commitment అని మనవి చేశాను. 45 కోట్లుకు 36 కోట్లు కలిపే ప్రశ్న లేదు.

REVISED SCALES OF PAY TO ALL THE NON-GAZETTED OFFICERS

7—

* 128. Q.—*Sri V. Srikrishna* (Mangalagiri) :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(*a*) whether all the Non-Gazetted Officers were sanctioned the revised scales of pay with effect from 1st November 1958;

(*b*) whether the revised scales of pay were sanctioned to the Ministerial Staff working under Local Bodies with effect from 1st November 1958; and

(*c*) if not, the reasons therefor ?

Sri K. Brahmananda Reddy:—The scales of pay of all the Non-gazetted employees of Govt. the minimum of whose scales of pay was Rs. 250/- or less, excluding employees in Industrial undertakings of Govt. and employees whose pay was charged to works and contingencies (but including teachers working in aided schools or scools run by Local bodies) were revised in G. O. Ms. No. 1044-Fin (PC), dt. 24-6-59 with effect from 1-11-58 and their pay was also fixed in the revised scales.

The revised scales of pay were sanctioned to the ministerial staff working under Local Bodies with effect from 1-10-59 as sanctioned in G.O.Ms. No. 28—M.A., dt. 6-1-60 and not from 1-11-58.

As the Govt. took decision in Sept. 1959, regarding revision of pay scales of the employees working under local bodies, the minimum of whose scales of pay was Rs. 250/- or less, based on the recommendations of the Pay Committee in part II of their report published on 29-9-59, and as the policy of Govt. is not to give retrospective effect to revised scales of pay, the revised scales for employees working under Local Bodies were given effect to from 1-10-59.

శ్రీ వి. శ్రీకృష్ణ:— స్థానిక సంస్థల ఉద్యోగుల సంస్థలు 1959, 1960, 1961 సంవత్సరాలలో ప్రభుత్వానికి representation చేసినవి. మిగతా N. G.Os

స్థానిక సంస్థలలోని టీచర్లకు నవంబరు 1958 నుంచి Revised Scales యిచ్చినప్పుడు local board ministerial staff కు ఎందుకు వర్తింప చేయలేదు ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— అవకాశం ఎప్పటికైనా ఉంటుంది. అవకాశం question కాదు. గౌరవ సభ్యులకు తెలియదేమో యీ ప్రశ్న-చాలసార్లు శాసన సభలో వచ్చింది. ఎగువ సభలో కూడా వచ్చింది. జవాబు చెప్పాను. మొట్ట మొదట Government employees కి వేతనాలను రివైజు చేసేటప్పుడు Aided schools teachers ప్రత్యేక benefit చేయాలనే ఉద్దేశ్యంతో స్పెషలుగా చేసి దాని డబ్బంతా ప్రభుత్వం భరిస్తుందని తీర్మానం చేసింది. లోకల్ బాడీస్ విషయం తరువాత వచ్చింది. నిజంగా అసలు లోకల్ బాడీస్ కు raise చేయవలసిన commitment గవర్నమెంటుకి లేదు. కాని అన్ని లోకల్ బాడీస్, స్టేట్ సర్వీసెస్ ఒకే మాదిరిగా ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతోనే వారి స్కేల్సు subsequent గా raise చేయడం జరిగింది. Raise చేసినప్పుడు 1–10–59 తేదీ నుండి యివ్వడం జరిగింది. దానికి retrospective effect అనే ప్రశ్న ఉత్పన్నం కాదు అని యిదివరకు చాలసార్లు చెప్పాను. దాంట్లో మార్పేమీలేదు.

శ్రీ పి. శ్రీ కృష్ణ:— 1961 నవంబరులో కరువు భత్యాన్ని జీతంలో merge చేస్తూ జి. ఓ. యిచ్చినప్పుడు స్థానిక సంస్థల వారికి separate G. O. issue చేస్తామన్నారు. దానిని గురించి ఏమయినా ఆలోచిస్తారా ?

*Sri K. Brahmananda Reddy* :—A separate question may be put to the concerned Minister.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— Work charged వారి విషయంలో ఆలోచిస్తామన్నారు. వారికి యిస్తున్నారా? ఏమి యిచ్చారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Several categories of establishment కి ఏమిచ్చామో నేను యిదివరకే అసెంబ్లీలో చదివాను. అంతకంటె further గా off hand గా ఏమీ చెప్పలేను.

INDUSTRIAL TRAINING INSTITUTE, NELLOR

8—

* 25 Q.—*Sri S. Vemayya* [*Put by Sri G. Bapanayya* (*Nidubrolu*]:— Will the hon. Minister for Education be pleased to state:—

(*a*) whether the Government are in receipt of the representation, dated 7th July 1961 from Sri S. Vemayya, M. L. A., regarding the appointment of the candidates trained in the Industrial Training Institute, Nellore; and

(*b*) if so, the action taken thereon ?

*The Minister for Education* (*Sri P.V.G. Raju*):—

(*a*) Government did not receive the representation dated 7-7-1961 referred to. But they received two other letters from Sri S. Vemayya dated 13–10–1961 and 18–10–1961 on the subject referred to enclosing applications from some 16 candidates for appointment to posts in the Technical Education Department.

(*b*) The applications sent by Sri S. Vemayya were sent to the Director of Technical Education for necessary action. The Director has reported that the applicants are not qualified according to rules for appointment as Junior Instructors in Industrial Training Institutes. Out of the 16 applicants, 15 are reported to have been registered, with a view to consider their candidature for appointment under emergency provisions as and when vacancies arise, in case qualified and suitable candidates do not become available for appointment. The remaining one application of Sri S. Vemaiah for Surveilance Worker's post in the Office of the Health Officer. National Malaria Eradication Programme Unit, Nellore, has been sent by the Director of Technical Education to the concerned Health Officer for necessary action.

FREE EDUCATION UPTO S.S.L.C.

9—

* 59 Q.—*Sri C. D. Naidu* (*Chittoor*):—Will the hon. Minister for Education be pleased to state:

(*a*) whether the Government is contemplating to give free education to the students up to S.S.L.C. as in Madras State; and

(*b*) if so when it will be implemented?

*Sri P. V. G. Raju*:—

(*a*) Yes.

(*b*) The matter is being examined in consultation with the Director of Public Instruction in regard to the Financial commitments, etc.

*Sri C. D. Naidu* :—What would be the probable expenditure for the scheme to be introduced ?

*Sri P. V. G. Raju* :—Anywhere between 1 crore 20 lakhs and 60 lakhs of rupees; we have not worked out exact figure.

శ్రీ జి. బాపనయ్య:— Consideration పూర్తి చేయ డానికి ఎంత కాలం పడుతుంది. ఎప్పటిలోగా మంత్రివర్గం అమలు జరపాలని అనుకుంటున్నారు.

*Sri P.V.G. Raju*:—Sir it is a question of financial commitment which means that the decision cannot be taken in a hurry.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:—ఈ సంవత్సరం ఆఖరు లోగా ప్రభుత్వం అమలు చేయ దలచుకుందా ?

*Sri P. V. G. Raju* :—I cannot give definite answer to that question.

శ్రీ సి. డి. నాయుడు :— ప్రశ్న అడిగింది ఉద్దేశ్యాన్ని గురించే. ప్రభుత్వం ఎప్పుడు అమలు జరపాలని ఉద్దేశ్య పడుతోంది ?

*Sri P. V. G. Raju* :— We are committed to free education-that is our policy.

FIXATION OF PAY TO THE HIGHER GRADE PHYSICAL EDUCATIONAL TEACHERS.

10—

* 80 Q.—*Sri P. Anthony Reddy* (*Anantapur*):—Will the hon. Minister for Education be pleased to state :—

(*a*) whether the Government are aware that the pay of the Physical Educational Teachers of higher grade is not yet fixed ;

(*b*) when the Government will fix their pay ; and

(*c*) the reasons for this abnormal delay ?

*Sri P. V. G. Raju* :—

(*a*) Yes, Sir.

(*b*) Their pay will be fixed by the drawing officers. concerned along with the other members of the staff.

(*c*) There is no delay in fixing the pay of Grade I Physical Education Teachers as Orders revising their scales of pay from Rs. 50-120 to Rs. 75-150 were issued only in March, 1962.

N.C.C. ADVISORY BOARD

11—

*166 Q.—*sri P. Rajagopal Naidu*. [Put by *Sri G. Latchanna*] :— Will the hon. Minster for Education be pleased to state :

(*a*) whether there is any N.C.C. Advisory Board at State level ; and

(*b*) if so, the members in the Board ?

*sri P. V. G. Raju*:—

(*a*) The answer is in the affirmative.

(*b*)

| | |
|---|---|
| 1. The Minister of Education, State of Andhra Pradesh .. .. .. | Chairman |
| 2. The Secretary to Government of Andhra Pradesh, Education Department .. | Member |
| 3. The Vice-Chancellor, Andhra University, Waltair. .. .. .. | Do. |
| 4. The Vice-Chancellor, Sri Venkateswara University, Tirupathi. .. .. | Do. |
| 5. The Vice-Chancellor, Osmania University, Hyderabad. .. .. .. | Do. |
| 6. The Director of Public Instruction, Andhra Pradesh. .. .. | Do. |
| 7. Brig. S. S. Malik, Commander 65 Inf. Bdc, Secunderabad. .. .. | Do. |
| 8. Dr. T. Purushottam, Principal, University College, Tirupathi .. .. | Do. |
| 9. Kumari B. Pankajam, Principal, Govt. College for Women, Guntur. .. | Do. |
| 10. Shri Sangeetha Ramamurthy, Headmaster, Zilla Parishad Higher Secondary School, Alamuru (East Godavari District) | Do. |

| | |
|---|---|
| 11. Srimathi Khadija Begum, Head Mistress Govt. High School, Hussaini Alam, Hyderabad. .. .. .. | Member |
| 12. Gp. Capt. D. Subia, Cr. Circle Commander, No. 12 Circle Cadet Corps, Secunderabad. .. .. .. | Do. |
| 13. Shri G. Anna Rao, Executive Officer, Tirumalai Tirupathi Devastahnams, Tirupathi. .. .. .. | Do. |
| 14. Shri N. S. Narayana, M.L.A., Secunderabad. .. .. .. | Do. |
| 15. Srimathi E. Vasumathi Reddy, M. A. Hyderabad. .. .. .. | Do. |
| 16. Sri M. M. Krishna, M.P. Parliamentary Secretary to the Ministry of Education New Delhi. .. .. .. | Do. |
| 17. Financial Adviser (Education) Andhra Pradesh .. .. .. | Do. |

These 17 constitute the members of the Board.

### JANATA COLLEGE, DOMAKONDA.

12—

*168 Q.—*Sri P. Rajagopal Naidu*. [*Put by Sri G. Latchanna*]:— Will the hon. Minister for Education be pleased to state:

(*a*) whether the Janata College, Domakonda in Kamareddy taluk, Nizamabad district, is working at present; and

(*b*) if so, the number of students studying in the above college ?

*Sri P. V. G. Raju.*—

(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు క ళా శా ల పని చేయడము ప్రారంభించలేదా ?

*Sri P. V. G. Raju* :— The college was begun in 1954.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— కళాశాల పని చేయక పోవడానికి గల కారణాలు ఏమిటి ?

*Sri P. V. G. Raju* :— Not enough students were joining this particular course. It is a Government of India College and with the permission of the Government of India, the college was wound up.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— విద్యార్థులు రాకపోవడానికి కారణము ప్రభుత్వము తరపున సౌకర్యాలు కల్పించక పోవడమా ? విద్యాబోధన సక్రమముగా లేక పోవడమా? ఈ డిగ్రీని ఇతర యూనివర్సిటీలు ఒప్పుకోనక పోవడమా?

*Sri P. V. G. Raju* :— All the three, Sir.

### Sainik School at Koru konda.

13—

*175 Q.—*Sri P. Rajugopal Naidu* [*Put by Sri G. Latchanna*]:—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether a Sainik School was started at Korukonda near Vizianagaram ;

(*b*) if so, the number of students admitted in it during 1961-62 ; and

(*c*) the stipends paid to each student in that school ?

*Sri P.V.G. Raju* :—

(*a*) The answer is in the affirmative.

(*b*) 200.

(*c*) Scholarships are being awarded to individual students on the basis of their merit and on the basis of the monthly income of their parents or guardians, as per the following schedule :

| *Income Group* | | *Amount* | |
|---|---|---|---|
| | *Fees* | *Clothing Allowance* | *Total* |
| | Rs. p.a. | Rs. p.a. | Rs. p.a. |
| From Rs. Nil to Rs. 220 p.m. .. | 1,900 | 300 | 2,200 |
| From Rs. 201 to Rs. 400 p.m. .. | 1,425 | 300 | 1,725 |
| From Rs. 401 to Rs. 600 p.m. .. | 950 | Nil. | 950 |
| From Rs. 601 to Rs. 1,000 p.m. .. | 475 | Nil. | 475 |

Children of parents earning more than Rs. 1,000 p.m. will not be eligible for any scholarship.

*Sri Tenneti Viswanatham* :—If a parent has more than one child ?

*Sri P. V. G. Raju* :—If a parent has more than one child and has an income of less than Rs. 200/— p. m. he will be entitled to full scholarship.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, హరిజనులకు scholarships వున్నవా ?

*Sri P. V. G. Raju* :—If a Harijan candidate is selected, he will be entitled to the scholarship on the basis of income of his parent.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు select అయిన student వున్నాడా ?

*Sri P. V. G. Raju* :—I know there is a fisherman student. I do not know if there is a Harijan.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— National Defence Academy లో హరిజనులు ఎందరు వున్నారనే విషయము కాకుండా అసలు వున్నారా లేరా అనేది చూసి లెక్కవేస్తున్నారు. ఇక్కడకూడ అలావుండేటట్లు చూస్తారా ?

*Sri P. V. G. Raju* :—It is a Government of India examination. There is no question of reservation for any community for military training. It is open to all communities.

శ్రీ జి. బాపనయ్య :— అధ్యక్షా, Reservation లేకపోవచ్చు. అసలు ఈ training లో హరిజనులు వున్నారా లేరా అని అడుగుతున్నాను.

*Sri P. V. G. Raju* :— I do not know which community is not represented in the selection to that school.

MILK POWDER TO THE SCHOOL CHILDREN IN DROUGHT AFFECTED AREAS.

14—

*58 Q. *Sri C. D. Naidu.* Will the hon. Minister for Health and Medical be pleased to state:

(*a*) whether the Government have any schemes to supply milk powder to the school children in drought-affected areas; and

(*b*) if so, the areas selected for the purpose?

*The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad.)*:—

(*a*) In collaboration with T.C.M. and UNICEF Organisations, the Government propose to distribute milk powder in the drought affected areas.

(*b*) The four districts of Kurnool, Cuddapah, Anantapur and Chittoor.

శ్రీ సి. డి. నాయుడు :— చిత్తూరు జిల్లాకు ఎంత పాలపొడి సప్లైచేస్తున్నారో చెప్పగలరా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :— ప్రస్తుతము అనంతపురం జిల్లాకు సప్లై చేయబడుతోంది. మిగిలిన జిల్లాలకు UNICEF authorities ఒక మిలియన్ పౌండ్ల పాలపొడి ఇస్తామన్నారు. వారు ఇచ్చిన తరువాత మిగిలిన జిల్లాలకు సప్లై చేయబడుతుంది. ఎంతెంత సప్లై చేయవలసినది Director of Public Health దర్యాప్తు చే_న్నారు ?

శ్రీ జి. బాపనయ్య :— ఇంతవరకు మొ_ము ఎంత పాలపొడి సప్లై చేయబడింది. ఎవరిద్వారా సప్లై చేయిస్తున్నారు ?

శ్రీ _. శివరామప్రసాద్ :— ప్రస్తుతము అనంతపురం జిల్లాలోమట్టుకు 75 short tons equivalent to 1, 49, 880 pounds of milk powder పాలుగా తయారు చేసి సప్లై చేయబడుతోంది. ఇంతవరకు లాభము పొందినవారు children of labour 973, beneficiaries of 69 Social welfare Schools 4600 eneficiaries of 2610- Women and Children,

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Drought affected అనేది డిస్ట్రిక్ట్ వారీగా చూస్తారా లేక తాలూకా వారీగా చూడాలనేది ప్రభుత్వ అభిప్రాయంలో వున్నదా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలు డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలుగా పరిగణింపబడుతున్నాయి. ఇకముందు మిగిలిన ప్రాంతాలలో పరిశీలించబడుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—తాలూకా వైజ్‌గా చూడటానికి తప్పకుండా ప్రయత్నించండి.

## Village Medical Boxes.

15—

*180 Q. *Sri P. Raja Gopal Naidu* [*Put by Sri G. Latchanna*]:—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) whether the scheme of supplying village medical boxes is in existence ; and

(*b*) if not reasons for its discontinuance ?

*Sri Y. Sivarama Prasada:*—(*a*) The answer is in the affirmative, so far as Telangana is concerned.

(*b*) Does not arise.

శ్రీ జి. లచ్చన్న:—అమలు పెట్టకపోవటానికి కారణాలేమిటో తెలుపుతారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—ఇదివరకే అమలులో వుంది కనుక ఇక అమలులో పెట్టే ప్రశ్న ఉత్పన్నముకాదు. It is being supplied all over the State.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఈ బాక్సులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వుంటున్నవా లేక తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వుంటున్నవా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ :—ప్రతి జిల్లా మెడికల్ ఆఫీసర్‌కు ముందు మూడువేల మెడికల్ బాక్సెస్ పంపబడ్డాయి. ఆయన ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోని డాక్టర్లద్వారా గ్రామాలలో పంపకం చేస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—బాక్సెస్ మెడికల్ ఆఫీసరుకు పంపబడుతున్నాయని తెలుస్తున్నది కాని అవి క్రిందివరకు వస్తున్నట్లు తెలియడం లేదు. క్రిందివరకు బాక్సులు వచ్చి వాటిని ఉపయోగించే విధానాన్ని తెలియపరుస్తూ కొందరికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు మంత్రిగారికి రిపోర్టు ఏమైనా వచ్చిందా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—కొన్నిచోట్ల ప్రైమరీ హెల్త్ సెంటర్సులో డాక్టర్లు లేరు. అందువల్ల పంపకం కాలేదేమో. ఇకముందు జరిగేట్లు చూస్తాము.

శ్రీ జి. లచ్చన్న :—ఆ బాక్సెస్‌ను ఎట్లా ఉపయోగించాలో నేర్పబడుతున్నదా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—విలేజ్ లెవెల్ వర్కర్స్‌కు, స్కూల్ మాస్టర్లకు ట్రైనింగ్ ఇస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఈ ట్రైనింగ్‌ను ఎవరు ఇస్తున్నారు ? దానికి గడువు ఏమైనా వున్నదా ? ట్రైనింగ్ కోర్సును కండక్ట్ చేయడానికి జిల్లా మెడికల్ అధికారి పూనుకుంటున్నారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోని డాక్టర్స్ ట్రైనింగ్ ఇవ్వాలని ఇంతవరకు వున్నది. కాని దీనికి ఎక్కువ రోజులు ట్రైనింగ్ అవసరంలేదు. చిన్న చిన్న జబ్బులకు, తలకాయనొప్పి, దెబ్బలు మొదలైన వాటికి మందులు ఇవ్వటమే. వీటికి నెలల తరబడి ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఈ బాక్సులలో వుండే మెడిసన్స్ ఏమిటో చెబుతారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ :—ప్రత్యేకంగా అడిగితే లిస్ట్ తెప్పిస్తాను.

ISSUE OF LOANS FROM THE MINING CORPORATION.

16—

*263 Q.—*Sri V. Visveswara Rao*:—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether the Government were issuing loans from the Mining Corporation ;

(*b*) if so, to whom ; and

(*c*) how much amount was issued so far ?

*The Minister for Industries* (*Sri M. N. Lakshminarasiah*) :—(*a*) No, Sir ; (*b*) Does not arise ; (*c*) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అప్పులు ఇవ్వలేదంటారా లేక కార్పొరేషన్ స్టార్టు చేయలేదంటారా ?

శ్రీ యం. ఎన్. లక్ష్మీనర్సయ్య :—కార్పొరేషన్ వుంది, అప్పులు ఇవ్వలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—వారు అప్లికేషను పంపలేదా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య :—ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ రూల్స్ ప్రకారం అప్పులు ఇవ్వటానికి వీలులేదు. ఫిబ్రవరి నెలలో emergency general body meeting call for చేసి అప్పులు ఇవ్వటానికి వీలు కలుగచేయాలని రిజల్యూషన్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వమునకు పంపించారు. మన కంపెనీస్ యాక్టు ప్రకారము కేంద్ర ప్రభుత్వముయొక్క approval తీసుకోవాలి. ఇంకా అక్కడనుండి జవాబురాలేదు. రాగానే అప్పులు ఇవ్వటానికి సాధ్యం అవుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—కార్పొరేషన్ ప్రారంభించినప్పుడు అప్పులు యిస్తామని అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్యగారు చెప్పారు.

శ్రీ యమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య :—రూల్స్ ప్రకారము అలా వీలులేదు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) :—1961-62 లో 50 లక్షల రూపాయలనిధితో ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుచేసింది. అప్పులు ఇవ్వనప్పుడు అది చేస్తున్నపని ఏమిటి ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య :—Loans ఇవ్వటం లేదు కాని మిగిలిన పనులన్నీ చేస్తున్నది.

శ్రీ జి. బాపనయ్య :—Loans యివ్వాలని తీర్మానముచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని చెప్పారు. దేని నిమిత్తం, ఎవరికి loan యివ్వటం కోసం ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య .—Loans కావాలని ఎవరైతే అప్లికేషను యిస్తారో వారికి యివ్వవలెనో లేదో నిర్ణయించటానికి ముందు 56వ కంపెనీస్ యాక్టు ప్రకారము కేంద్ర ప్రభుత్వం యొక్క పర్మిషన్ కావాలి.

శ్రీ జి. బాపనయ్య :—Loans దేని నిమిత్తం యిస్తారు ? ఏ ఏ పనులు చేస్తారు ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య :—మైన్స్ ఆపరేషన్ కొరకు, వాటి ఖర్చుల కొరకు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కార్పొరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం సాధారణంగా అప్పులు యివ్వటం. అప్పులు యివ్వటానికి ఏవో టెక్నికల్ యిబ్బందులు వున్నప్పుడు మరి అది చేస్తున్న పని యేమిటి ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య:— గవర్నమెంటు తరఫునుండి మైన్స్ lease కు తీసుకొని operate చేస్తుంది. experiment చేస్తుంది. అప్పులు కాకుండా ఇంకా ఇలాంటి పనులన్నీ చేస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఏ మైన్స్ operate చేస్తున్నది ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య:— ఆంధ్ర ప్రదేశ్‌లోని మైన్స్.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఆంధ్ర ప్రదేశ్‌లో ఇరవై జిల్లాలున్నాయి. ఏ జిల్లాలో, ఎక్కడ ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య:— ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:— ప్రభుత్వం దగ్గర lease కు తీసుకొని స్వయంగా నిర్వహిస్తున్న త్రవ్వకాలు ఏమైనా వున్నాయా? వుంటే అవి యేవి ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనర్సయ్య:— ప్రత్యేక ప్రశ్న వేయండి,

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మన రాష్ట్రంలోని వాటిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయటానికి ఎస్. టి. సి. ఒడంబడిక చేసుకొన్నప్పుడు ఈ కార్పొరేషన్ operate చేసేటప్పుడు దానికి దీనికి clash రాదా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ జి. బాపనయ్య:— మన రాష్ట్రంలో ఏ ఏ ప్రాంతాలలో ఖనిజాలు వున్నాయో సర్వే చేయిస్తారా ?

(No Answer)

PROHIBITION CASES.

17—

*47 Q.—*Sri C. D. Naidu*:— Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

(*a*) the number of prohibition cases filed in the Courts during the year 1961-1962;

(*b*) the number of persons convicted; and

(*c*) the number of perons convicted under section 4 (*i*) (*j*) M.P. Act?

*The Minister for Excise and Prohibition* (*Sri M. R. Appa Rao*):-

The particulars have been called for from the subordinate authorities and they are still awaited. As soon as the information comes, it will be placed on the Table of the House.

శ్రీ జి. బాపనయ్య:— ప్రొహిబిషన్ కేసులలో త్రాగిన కేసులు ఎక్కువ వున్నాయా సారా కాసిన కేసులు ఎక్కువ వున్నాయా?

*Sri M. R. Appa Rao*:—The information is not easy to collect, as it is to be collected from 420 stations, as cases are filed in the Munsif-Magistrate Courts. Every step is being taken to collect the information most expeditiously.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):— త్రాగినవారి మీద కేసులు పెట్టకుండా త్రాగించిన వారి మీద కాసిన వారి మీద కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు:— ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ఇది policy matter త్రాగినవారి మీద కేసులు పెట్టాలి. త్రాగకూడదని చట్టం వున్నప్పుడు త్రాగితే వారిపై కేసులు పెట్టటం అవసరము. కాసే వారికి శిక్ష ఎక్కువ చేస్తారా అని అడిగితే తప్పకుండా ఆలోచిస్తాము. అంతేకాని త్రాగిన వారికి శిక్ష వేయకూడదంటే అది వీలుపడదు. వారికి శిక్ష వేస్తూ త్రాగించిన వారికి శిక్ష ఎక్కువ వేయాలంటే అది ఆలోచించ వచ్చు.

QUARTERS TO THE LOW-PAID SREVANTS IN THE DISTRICTS.

18—

*41 Q.—*Sri C. D. Naidu*:—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether the Government have any schemes to provide quarters to the low-paid servants in the districts; and

(*b*) if not, the reasons therefor?

*The Minister for Municipal Administration* (*Sri A. Venkataramayya*):—

(*a*) The answer is in the affirmative.

(*b*) Does not arise.

(ఎ) అవును.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ జి. లచ్చన్న:— ఇప్పుడు ఆ స్కీములు ఎక్కడెక్కడ అమలు పెట్ట దలచుకొన్నారో సెలవిస్తారా?

శ్రీ ఎ. వెంకటరామయ్య:— ఈ స్కీము అన్ని జిల్లాలలోను కూడా ప్రవేశ పెట్టబడినది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— విశాఖపట్టణం జిల్లాలో ఏమైనా ప్రవేశ పెట్టినారా?

శ్రీ ఎ. వెంకటరామయ్య:— అవునండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అక్కడ దానికి ఎంతమాత్రం డబ్బు ఇచ్చారు.

శ్రీ ఎ. వెంకటరామయ్య:— ప్రత్యేకంగా ఇంటి కింత అని లేదండి. విశాఖపట్టణంలో కొన్ని ఇళ్లకు మాత్రం ఖర్చు పెట్టబడింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఏమాత్రం డబ్బు ఇచ్చారండి.

శ్రీ ఎ. వెంకటరామయ్య:— Separate Question వేయండి.

శ్రీ సి. డి. నాయుడు:— ఈ స్కీము చిత్తూరులో పెట్టడానికి ఎందుకు వీలు కాదో చెప్పగలరా?

శ్రీ ఎ. వెంకటరామయ్య:— చిత్తూరులో కూడా ఉన్నదండి.

DRAINAGE SCHEME FOR CHITTOOR TOWN.

19—

*55 Q.—*Sri C. D. Naidu*:—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether the Chittoor Municipality has set up any proposal to the Government for drainage scheme for Chittoor town; and

(b) if so, the action taken thereon?

*Sri A. Venkataramayya*:—(a) Yes, Sir.

(b) The matter was examined and Municipal Council was informed that owing to paucity of funds, it was not possible to include the drainage scheme for Chittoor Municipality in the Third Five Year Plan.

శ్రీ ఎ. వెంకటరామయ్య :-

(ఎ) అవును.

(బి) ఈ విషయం పరిశీలించిన తరువాత, డబ్బు కొరతవల్ల ఈ స్కీమును మూడవ ప్రణాళికలో చేర్చడానికి వీలులేకపోయిందని చిత్తూరు మునిసిపాలిటీకి తెలియజేయబడింది.

శ్రీ సి. డి. నాయుడు :- ఈ స్కీము తీసుకురావడానికి ఎంత డబ్బు అవుతుందో చెప్పగలరా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య :- ఇంకా estimate తయారు కాలేదండి.

శ్రీ సి. డి. నాయుడు :- మంత్రిగారు డబ్బులేని దానివల్ల ఈ స్కీము తీసుకోలేకపోయామని అన్నారు. ఎంత డబ్బు అవుతుందంటే తెలియదని చెప్పుతున్నారు, ఈ రెండిటికి సంబంధం లేకుండా ఉన్నది.

శ్రీ ఎ. వెంకటరామయ్య :- డబ్బు provision ఉన్నప్పుడే estimates తయారు చేయడం అవుతుంది. Provision బట్టి కదండి estimates తయారు చేయబడతాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- దేనికైన మొట్టమొదట estimates తయారు చేస్తారు. తరువాత డబ్బు చూస్తారు. అసలు స్కీము ఎంత అవుతుందో తెలుసుకోవాలి కదా. కనుక ఆ స్కీము తయారు చేశారా ?

శ్రీ ఎ వెంకటరామయ్య :- ఎస్టిమేటు తయారుకాలేదు.

శ్రీ బి. లచ్చన్న :- ఆర్థిక లోపమువల్ల ఈ స్కీము మూడవ ప్రణాళికలో చేర్చడానికి వీలులేక పోయిందని మంత్రిగారు సెలవిచ్చారు. అసలు ఆర్థిక లోపము అనేది ప్రభుత్వము ఎప్పుడు గుర్తించగలుగుతుంది. ఎస్టిమేటు ఇంత అవుతుందని, దానికి అంచనా వేసిన తరువాత, దానికి డబ్బు ఇప్పుడు మనం సర్దుకోలేము అని అనుకోవడం జరుగుతుంది. కనుక డబ్బు అంచనా లేకుండానే ఇది ఇప్పుడు అనవసరం, ఆర్థిక కారణాలవల్ల, అని అనుకొన్నారా !

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- This is a simple proposition. ముత్తము రాష్ట్రానికి drainage కు గాను ఇంత డబ్బు ఉన్నది. ఇన్ని మునిసిపాలిటీలు ఫలానివి తీసుకొంటాము అన్నప్పుడు, మిగతా వాటికి లేదనే కదా అర్థం! చిత్తూరుకు లేదని, అనంతపురంకు లేదని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వాటన్నిటికి estimates తయారు చేయవలసిన అవసరం లేదు. ఊరికే Estimates తయారు చేయించి 'no' అనేదానికంటే ముందే వాటికి లేదు అని చెప్పడం మంచిది కదా. Therefore, there is no question of estimate here.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— లేవు, అన్ని మునిసిపాలిటీలకు ఉన్నాయి. అన్ని మునిసిపాలిటీలకు ఏమైనా ప్రత్యేకమైన విభజన ఉన్నదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఉన్నాయి. అసలు ఈ ఉన్న స్కీము ను complete చేయడానికే, it takes a lot of money. విజయవాడ, విశాఖపట్టణం ఇలాంటి వాటికి we must provide money. And in some places drainage is not so important as in other places. ఎక్కువ నీరు ఉన్నచోట drainageచాలా అవసరం. కొన్నిచోట్ల అసలు తాగేదానికే నీళ్లు ఉండవు. అటువంటిచోట్ల drainage అంత అవసరం లేదు. అందువల్ల కొన్ని మునిసిపాలిటీలలోనే ఈ స్కీము తీసుకోబడింది. ఇంతకంటె ఎక్కువవాటికి మూడవ ప్రణాళికలో డబ్బు allot చేయలేకపోయినాము. కనుక వాటన్నింటికి estimate తయారు చేసినా లాభములేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అసలు స్కీము తయారు చేయడానికే డబ్బు లేకపోయిందా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— Scheme తయారుచేసి మాత్రం ఏమి లాభము. వాటికి foundation stones వేయడానికి estimates తయారుచేయడానికి అనవసరంగా ఖర్చుపెట్టి ఏమి ప్రయోజనము.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:— ఆ మాట నిజమే కాని స్కీమ్ము ముందుగా తయారు కానందువలన, డబ్బు వచ్చినప్పుడు స్కీము తయారుగా లేదు కాబట్టి ఆ డబ్బు lapse అయినటువంటి విషయాలు చాలా ఉన్నాయి. అందువల్ల స్కీములు ready గా ఉన్నట్లయిచే డబ్బు ఉన్నప్పుడు, వాటిని ఉపయోగించుకోడానికి వీలుగా ఉంటుంది. అసలు స్కీమేలేకపోతే డబ్బు ఉండి ప్రయోజనంలేదు, కనుక స్కీములు ముందుగా తయారు చేస్తే మంచిది కదా!

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— డబ్బు provide చేయడానికి వీలుంటే, కావలసినన్ని స్కీమ్ము ready గా ఉన్నాయి; కనుక తీసుకోలేని వాటికంటే ఇప్పటినుంచే మనం estimates కు ఖర్చుపెట్టుకోవడం మంచిదికాదు, I don't think it is a wise policy. కనీసం double the number కావాలంటే, ready గా పెట్టుకోవచ్చు. suppose we are prepared to spend a couple of crores, we can prepare estimates for 5 or 6 crores. అంతేగాని దేశమంతటికి estimates తయారు చేసిపెట్టుకొనడంలో అర్థంలేదు. It won't serve the purpose.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Planning Commission కు చెప్పవచ్చు, మాకు ఇంత డబ్బు అవసరం ఉంటుంది, ఇన్ని స్కీములు కావాలని.

(No answer)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ముఖ్యమంత్రి గారు చెప్పుతూ, మనం ముందుగా estimates తయారు చేసుకొని foundation stones వేసుకొనడం దేనికని చెప్పారో. అంటే, work ప్రారంభమైన తరువాత మధ్యలో foundation stones వేయడం మంచిదని వారు అనుకొంటూరా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—అదికాదు ఏదైనా పని complete చేయడానికి డబ్బు ఖర్చుపెట్టవచ్చు. అంతేగాని, estimate కు foundation stone వేయడానికి 10 వేలు రూపాయలు ఖర్చుపెట్టి, Budget లో allotment లేకుండా, plan లో ఆ scheme లేకుండాపోతే ఏమి లాభమని గోపాలకృష్ణయ్య గారిని అడుగుతున్నాను, అధ్యక్షుల ద్వారా

శ్రీ జి. బాపనయ్య:— Budget లో allotment లేకుండా, foundation stone ఎక్కడైనా వేశారా?

(No Answer)

### T. T. DEVASTHANAM CHOULTRY AT GUDUR

20—

*557 Q.—*Sri M. Muniswamy* (*Gudur*).—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

(*a*) whether there is any proposal to construct a choultry at Gudur by Tirumalai-Tirupathi Devasthanams; and

(*b*) if so, when?

*The Minister for Religious and Charitable Endowments* (*Smt. T. N. Sadalakshmi*).—(*a*) No, sir. (*b*) Does not arise.

శ్రీ ఎం. మునుస్వామి:— గూడూరు పెద్ద రైల్వే కూడలి. ఉత్తరాది నుంచి చాలామంది తిరుపతికి పోయేవారు గూడూరులో దిగుతూ ఉంటారు. వారికి గూడూరు నుంచి రేణిగుంటకు trains కూడా convenient గా లేవు, అటువంటి పరిస్థితిలో అక్కడ సత్రము ఒకటి ఉంటే బాగుంటుంది. కనుక తిరుపతి దేవస్థానం వారికి recommend చేసే విధంగానో లేక గవర్నమెంటు వారు grant ఇచ్చే విధంగానో, ఆ విషయాన్ని మరల ప్రభుత్వము పరిశీలన చేస్తుందా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— అక్కడ మీటర్ గేజ్ ఉన్నప్పుడు అటువంటిది ఉండాలని అనుకొన్నారు. ఆ తరువాత బ్రాడ్ గేజ్ వచ్చిన పిమ్మట అక్కడ పరిస్థితి బాగుపడింది. అక్కడ waiting rooms కూడా ఉన్నాయి.

శ్రీ ఎం. మునుస్వామి:— ఇప్పుడు కూడా. అక్కడ ప్రొద్దున ఒకటి సాయంత్రం ఒకటి passenger train తప్ప ఇతర trains లేవు. పైగా వర్షము వచ్చినట్లయితె, యాత్రికులు చాలా ఇబ్బంది పడతారు. కనుక ఈ విషయాన్ని పునరాలోచిస్తారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— అది మీటర్ గేజ్ ఉన్నప్పుడు ఉన్నటువంటి పరిస్థితి. ఇప్పుడు బ్రాడ్ గేజ్ వచ్చిన తరువాత చూడండి.

శ్రీ ఎం. మునుస్వామి:— అది మా ఊరే కదండి. నేను అక్కడే ఉంటానుకదా! కనుక అప్పుడు చూసేదేమి ఉంది, ఇప్పుడు చూసేదేముంది? కనుక దానిని పునరాలోచిస్తారా?

(No Answer)

శ్రీ జి. బాపనయ్య:— నేను కూడా ఈ మధ్యనే గూడూరుకు వెళ్లాను అక్కడ చాలా crowded గా ఉంటుంది. కాబట్టి ఈ విషయాన్ని పునరాలోచిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి:— చూస్తాను.

## PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE.

### THE ANDHRA PRADESH BUILDINGS (LEASE, RENT AND EVICTION CONTROL) RULES, 1961

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)*:—Sir, I beg to lay on the Table a copy of the notification issued with G.O. Ms. No. 547, General Administration (Accommodation-B) Department, dated the 29th April, 1961 making the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction Control) Rules 1961, in accordance with sub-section (4) of Section 30 of the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control Act, 1960.

*Mr. Speaker*:—Paper laid on the Table.

Rules made under Clause XXV of section 126 (4) of the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats Act, 1956.

*The Minister for Planning (Dr. M. Chenna Reddy)*:—Sir, I beg to lay on the Table under Sub-section (1) of Section 126 of the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats Act, 1956 (Act XVII df 1956), a copy of the rules made in excercise of the powers conferred by Clause (XXV) of sub-section (4) of Section 126 of the said Act and notified in the Andhra Pradesh Gazette, Rules Supplement to Part I, dated the 30th November 1961.

*Mr. Speaker*:—Paper laid on the Table.

### NOTIFICATION ISSUED WITH G.O.MS.NO. 2512, HOME, DATED 19-12-1961.

*The Minister for Transport and Labour (Sri B.V. Gurumurthi)*: –Sir, I beg to lay on the Table under sub-section (2) of the Section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued with G.O. Ms. No. 2512, Home, dated 19th December, 1961 and published in Part I of the Andhra Pradesh Gazette dated the 4th January, 1962.

*Mr. Speaker*: Paper laid on the Table.

### NOTIFICATION ISSUED UNDER SECTION 11 (i) OF THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931

*Sri B. V. Gurumurthy*:—Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the notifieation issued under section 11 (1) of the said Act with G.O. Ms. No. 1206, Home, dated 20th June, 1961 and published in Part I of the Andhra Pradesh Gazette dated 6th July, 1961.

*Mr. Speaker*:—Paper laid on the Table.

NOTIFICATION ISSUED WITH G.O. MS. NO. 2394, HOME, DATED 4-12-1961

*Sri B. V. Gurumurthy.*—Sir, I beg to lay on the Table under sub-section (1) of Section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931), a copy of the notification issued with G.O. Ms. No. 2394, Home dated 4th December, 1961 and published in Part I of the Andhra Pradesh Gazette dated 31st December 1961.

*Mr. Speaker*:—Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— అధ్యక్షా, ఇకముందు యిటువంటివి early గా యిస్తే సభ్యులకు బాగా తెలియటానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— సాధ్యమైనంత త్వరలో సప్లై చేయించేట్లు చూడండి.

శ్రీ బి. వి. గురుమూర్తి :— మంచిది.

## GOVERNMENT MOTIONS

***re*** : DRAFT AMENDMENTS TO THE BOND FORM IN APPENDIX-I ISSUED UNDER RULE 2 OF THE RULES FRAMED UNDER SECTION 40 (1) OF THE ANDHRA PRADESH (ANDHRA AREA) ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) ACT, 1948.

*The Minister for Revenue* (*Sri N. Ramachandra Reddy*):—Sir, with your permission, I beg to move:

"That the following draft amendments to the Bond Form in Appendix-I issued under Rule 2 of the Rules framed under sub-section (1) of Section 40 of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act 1948, as published at pages 322-323 of the Rules Supplement to Part I of the *Andhra Pradesh Gazette* dated 31st August, 1961 as subsequently amended may be approved as required by sub-section (2) of Section 40 of the said Act.

Amendment proposed to Bond Form in Appendix I under Rule 2 of the Rules made under Section 40 (1) of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and conversion into Ryotwari) Act, 1948 for payment of balance of compensation in Bonds to the Zamindars of the Estates taken over, as published at pages 522-528 of the Rules Supplement to part 1 of the Andhra Pradesh Gazette dated 31-8-1961.

AMENDMENTS

In the form given in Appendix I to the said rules,—

(1) for the expression "equated yearly instalments on the day of", the following expression shall be substituted, namely :—

"equal yearly instalments on the———day of";
(2) against the entry "Dated the——-day of———No. H. D.———" occurring above the words "for and on behalf of the Governor of Andhra Pradesh", the following expression shall be inserted in the left side, namely :—

"Rs. 100."

(3) for the expression" Principal amount Rs. 100. Instalments of Principal and interest at Rs. ————per year during the first 9 years and———Rs.————on the tenth year", occurring before the Table in the said form, the following expression shall be substituted namely :—

"Principal Amount Rs. 100. Instalment of principal at Rs. 10 per year."

COPY OF BOND FORM IN APPENDIX I AS PER EXISTING RULES

Appendix I.

(See Rule 2)

NATIONAL EMBLEM WITH MOTTO

Government of Andhra Pradesh

PUBLIC DEBT OFFICE. RESERVE BANK OF INDIA HYDERABAD.

Rs. 100

At 3 per cent.

No. HD........

The Andhra Pradesh

Estates Abolition Compensation Bond.

The Governor of Andhra Pradesh hereby promises to pay to......
..........................................................................
any treasury in the State of Andhra Pradesh
Examined

RUPEES ONE HUNDRED ONLY

together with interest accruing thereon at the rate of three per cent per annum in equated yearly instalments on the day of..............every year during the period of ten years from the......... day of.. .....
19/................subject to the provisions of the Andhra Pradesh at (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 and the rules made thereunder.

Dated the ......day of..........

No. HD........................

For and on behalf of the Governor of Andhra Pradesh.

Governor

Reserve Bank of India.

*Manager.*

The spaces provided below are for endorsements of this bond.

All endorsements must be clear and distinct

Endorsements in Indian Languages must be literally translated into English immediately below the endorsements.

Cross endorsements are strictly prohibited.

1.

2.

3.

4.

5.

RENEWAL RECEIPT

Received in lieu hereof, a renewed bond payable to:—

Holder's name..........................................
with instalment payable at ............................(Treasury)
Holder's signature.........................................

This bond can be renewed on payment of the prescribed fee.

No. H.D..................

Principal Amount Rs. 100. Instalments of Principal and interest at Rs....................per year during the first 9 years and .............Rs................on the tenth year.

| Year ending | Principal | Interest | Balance of Principal | Voucher No. | Initials of T.O. |
|---|---|---|---|---|---|
| 1. | | | | | |
| 2. | | | | | |
| 3. | | | | | |

4.

5.

6.

7.

8.

9.

10.

No. H.D.

*COPY OF BOND FORM AS NOW PROPOSED.*

NATIONAL EMBLEM

WITH MOTTO

GOVERNMENT OF ANDHRA PRADESH.

PUBLIC DEBT OFFICE RESERVE BANK OF INDIA HYDERABAD.

Rs. 100.

No. H.D............ at 3 per cent.

THE ANDHRA PRADESH

ESTATES ABOLITION COMPENSATION BOND.

The Governor of Andhra Pradesh hereby promises to pay to

...........................................................

...........................................................

at any treasury in the State of Andhra Pradesh.

RUPEES ONE HUNDRED ONLY

togeter with interest accruing thereon at the rate of three percent per annum in *equal yearly instalments on the*............*day* of.................... every year during the period of ten years from the.................day of 19 ............. subject to provisions of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Rytwari) Act, 1948 and the rule made there-under.

Rs. 100 Dated the................day of..............

Public Dept. office

No. H.D ..................

For and on behalf of the Governor of
Andhra Pradesh
Governor,
Reserve Bank of India.

*Manager*

The spaces provided below are for endorsements of this bond.

All endorsements must be clear and distinct.

Endorsement in Indian languages must be literally translated into English immediately below the endorsements.

Cross endorsements are strictly prohibited.

1.

2.

3.

4.

5.

## RENEWAL RECEIPT

Received in lieu hereof, a renewed bond payable to :

Holder's Name......................................

With instalment payable at........................(Treasury).

Holder's signature....................................

...... ..................................................

This bond can be renewed on payment of the prescribed fee.

No. H.D.

*Principal Amount Rs.* 100. *Instalment of Principal at Rs.* 10 *per year.*

| Year ending | Principal | Interest | Balance of Principal. | Voucher No. | Initials of T.O. |
|---|---|---|---|---|---|

*Mr. Speaker* :—Motion moved.

*Mr. Speaker:* The question is:

"That the following draft amendments to the Bond Form in Appendix-I issued under Rule 2 of the Rules framed under sub-section (1) of Section 40 of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 as published at pages 522-523 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 31-8-1961 as subsequently amended may be approved as required by sub-section (2) of Section 40 of the said Act.

Amendment proposed to Bond Form in Appendix I under Rule 2 of the Rules made under section 40 (1) of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 for payment of balance of compensation in Bonds to the Zamindars of the Estates taken over, as published at pages 522-528 of the Rules Supplement to part I of the *Andhra Pradesh Gazette* dated 31-8-1961.

AMENDMENTS.

In the form given in Appendix I to the said rules,

(1) for the expression "equated yearly instalments on the day of", the following expression shall be substituted, namely:

" equal yearly instalments on the day of";

(2) against the entry "Dated the day of No. H.D.—" occurring above the words "for and on behalf of the Governor of Andhra Pradesh", the following expression shall be inserted in the left side, namely:

"Rs. 100."

(3) for the expression Principal amountRs. 100. Instalments of Principal and interest at Rs. per year during the first 9 years and Rs. on the tenth year", occurring before the Table in the said form, the following expression shall be substituted, namely:

"Principal Amount Rs. 100. Instalment of Principal at Rs. 10 per year."

COPY OF BOND FORM IN APPENDIX I AS PER EXISTING RULES.

Appendix I.
(See Rule 2)

NATIONAL EMBLEM WITH MOTTO.

Government of Andhra Pradesh

PUBLIC DEBT OFFICE. RESERVE BANK OF INDIA HYDERABAD.

Rs. 100

At 3 per cent,

No HD........

The Andhra Pradesh Estates Abolition Compensation Bond.

The Governor of Andhra Pradesh hereby promises to pay to

.................................................................

at any treasury in the State of Andhra Pradesh.

RUPEES ONE HUNDRED ONLY

together with interest accruing thereon at the rate of three per cent per annum in equated yearly instalments on the day of.............every year during the period of ten years from the day of.............19.... subject to the provisions of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 and the rules made thereunder.

Dated the............day of............
No. HD............................
For and on behalf of the Governor
of Andhra Pradesh.

Governor

Reserve Bank of India.

Manager.

The spaces provided below are for endorsements of this bond.

All endorsements must be clear and distinct.

Endorsements in Indian languages must be literally translated into English immediately below the endorsements.

Cross endorsements are strictly prohibited.

1.

2.

3.

4.

5.

RENEWAL RECEIPT

Received in lieu hereof, a renewal bond payable to:—

Holder's name...............................................
With instalment payable at.............................(Treasury)
Holder's Signature..........................................
.................................................................

This bond can be renewed on payment of the prescribed fee.

No. H.D..........
Principal Amount Rs. 100. Instalments of Principal and interest At Rs.......... ..............per pear during the first 9 years and ................Rs................on the tenth year.

| Year ending | Principal | Interest | Balance of Principal | Voucher No. | Initials of T. O. |
|---|---|---|---|---|---|
| 1. | | | | | |
| 2. | | | | | |
| 3. | | | | | |
| 4. | | | | | |
| 5. | | | | | |
| 6. | | | | | |
| 7. | | | | | |
| 8. | | | | | |
| 9. | | | | | |
| 10. | | | | | |

No. H D

*COPY OF BOND FROM AS NOW PROPOSED.*

NATIONAL EMBLEM
WITH MOTTO

GOVERNMENT OF ANDHRA PRADESH.

PUBLIC DEBT OFFICE RESERVE BANK OF INDIA

HYDERABAD.

Rs. 100.

No. H.D.....................at 3 per cent.

THE ANDHRA PRADESH
ESTATES ABOLITION COMPENSATION BOND.

The Governor of Andhra Pradesh hereby promises to pay. to

.............................................................................

.............................................................................

at any treasury in the State of Andhra Pradesh.

RUPEES ONE HUNDRED ONLY

together with interest accruing there on at the rate of three percent per annum in *equal yearly instalments on the.............day of* .... .. ....... .... every year during the period of ten years from the.... ...... ....day of 19 .... ....... subject to the provisions of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 and the rules made there-under.

Rs. 100 Dated the.......... ....day of..............

No. H D..............

For and on behalf of the Governor of Andhra Pradesh

Governor,
Reserve Bank of India.

*Manager.*

The spaces provided below are for endorsements of this bond.

All endorsements must be clear and distinct.

Endorsements in Indian languages must be literally translated into English immediately below the endorsements.

Cross endorsements are strictly prohibited.

1.

2.

3.

4.

5.

RENEWAL RECEIPT.

Received in lieu hereof, a renewed bond payable to :
Holder's Name................ ................ ... ........
With instalment payable at.... ................ ......... (Treasury).
Holder's signature.......... ..................................
.......... .... . . ......... .... .. ....... .........

This bond can be renewed on payment of the prescribed fee.

No. HD...........

Principal Amount Rs. 100. Instalmenst of Principal at Rs. 10 per year

| Year ending | Principal | Interest | Balance of Principal | voucher No. | Initials of T. O. |
|---|---|---|---|---|---|

The motion was adopted.

re: ELECTION TO THE STATE LIBRARY COMMITTEE.

*The Minister for Education (Sri P. V. G. Raju)* Speaker :— Sir,

I beg to move :

" That in pursuance of Clause (*g*) of sub-section (2) of Section 3 of the Andhra Pradesh Public Libraries Act (Andhra Pradesh Act No.VIII of 1960), 1960, this Assembly do proceed on a date to be fixed by the hon. Speaker to elect four persons to the State Library Committee to be constituted under sub-section (9) of Section 3 of the said Act.

*Mr. Speaker* :—Motion moved. (Pause)

*Mr. Speaker* :—The question is :

" That in pursuance of Clause (*g*) of sub-section (2) of Section 3 of the Andhra Pradesh Public Libraries Act (Andhra Pradesh Act No. VIII of 1960), 1960, this Assembly do proceed on a date to be fixed by the hon. Speaker to elect four persons to the State Library Committee to be constituted under sub-section (9) of Section 3 of the said Act.

The motion was adopted.

*Mr. Speaker* :—With reference to the motion of the hon. Minister for Education, regarding the election of four members of the Assembly to the State Library Committee I fix 5 P.M., on 26-6-1962 as the time within which nomination papers of candidates for election to the State Library Committee, should reach the Secretary, Legislature.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely four, a poll will be taken on a date to be announced in due course. The election will be by the ordinary method (direct election) and not according to the principle of proportional representation by means of a single transferable vote.

## GOVERNMENT RESOLUTIONS.

re: INCREASE OF THE MAXIMUM AMOUNT OF GUARANTEE GIVEN IN RESPECT OF DEBENTURES ISSUED BY THE ANDHRA PRADESH CO-OPERATIVE CENTRAL LAND MORTGAGE BANK, LTD.

*The Minister for Finance (Sri K. Brahmananda Reddy)* :—Sir, I beg to move:

" That this Assembly recommends to the State Government that they may, under sub-section (2) of Section 6 of the Andhra Pradesh Co-operative Central Land Mortgage Banks Act, 1934, increase the maximum amount of guarantee given by them in respect of the debentures issued by the Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank Limited up to a total face value of Rs. 1,500 lakhs Rupees fifteen hundred lakhs only) exlusive of such debentures as the Bank may from time to time redeem, such debentures as being issued for periods not exceeding, in any case, 25 years from the date of issue and

bearing interest at a rate not exceeding 5 per cent per annum and subject to the condition that the Sinking Fund Accounts of the Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank shall be audited by the Accountant General subject to recovery of the cost of audit from the Bank."

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి* :— అధ్యక్షా, ఇదివరకు ఆంధ్ర సెంట్రల్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు, హైదరాబాదు సెంట్రల్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు వేరుగా ఉండేవి. మొన్న మార్చిలో యీ రెండూ ఎమాల్గమేట్ అయినవి. ఇదివరకు ఆంధ్రలాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్ ఉమ్మడి మద్రాసురాష్ట్రములో ఉన్నది. అక్కడ నుంచి విభాగ మయినప్పుడు కొన్ని assets and liabilities వచ్చినవి. వారు అప్పుతీసుకొని ప్రైమరీలాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్సుకు యిస్తే వీరు రైతులకు అప్పులు యిస్తూండట మనేది అందరికీ తెలిసినదే. ఆంధ్ర సెంట్రల్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు వేరేగా ఉన్నప్పుడు మొట్టమొదట రూ. 450 లక్షల వరకు గ్యారంటీ ఉండేది. దానిని అప్పుడప్పుడు హెచ్చుచేస్తూ గతసంవత్సరం ఒక వెయ్యి లక్షల వరకు ఆ గ్యారంటీని increase చేశారు. తరువాత హైదరాబాదు సెంట్రల్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్ యొక్క ఎమాల్గమేషన్ జరిగింది. హైదరాబాదు బ్యాంక్ వారు యిదివరకు ఎప్పుడూ డిబెంచర్సు ఇస్యూచేయలేము; స్టేట్ గవర్న మెంటు వద్ద లోన్సు తీసుకొనేవారు. ఇప్పుడు యీ రెండు బ్యాంక్సు యొక్క ఎమాల్గమేషన్ జరిగింది. అందువల్ల ఈ రిజల్యూషన్ ద్వారా, యిదివరకు ఉన్న ఒక వెయ్యిలక్షల గ్యారంటీని, 15 వందల లక్షలకు increase చేయాలని కోరు తున్నాము. దాదాపు 100 లక్షలు ప్రభుత్వపు అప్పుతీర్చాలి. స్టేట్ బ్యాంకుకు గాని, గవర్నమెంటుకు గాని cash credit క్రింద తీసుకొన్నది 240 లక్షలు యివ్వవలసి ఉన్నది. ఇప్పటివరకు ఇస్యూచేసిన డిబెంచర్సు 955 లక్షలవరకు ఉన్నవి. ఇంకా షుమారు 40, 45, లక్షలవరకు మార్జిన్ ఉన్నది. ఇవన్ని పరిశీలించి మొత్తం 1,500 లక్షలవరకు లిమిట్ పెంచాలని అనుకొన్నాము. ఇదిచాల అవసరం. It is necessary in the interests of ryots and primary Land Mortgage Banks. కాబట్టి యీ రిజల్యూషన్‌ను ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

*శ్రీతెన్నేటి విశ్వనాథం (మాడుగుల)*:— అధ్యక్షా, ఆ బ్యాంక్ వారు చేస్తున్న recoveries ఏమోస్తరుగా ఉన్నవి?

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి*:— ఆ బ్యాంక్ యొక్క financial position సుస్థిరంగా ఉన్నది. Share capital యొక్క పరిస్థితి, statutory reserves, issue చేసిన డిబెంచర్సు పరిస్థితి బాగానే ఉన్నది; యిప్పటివరకు ఆబ్యాంకు సరిగా లేదనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం* :— పర్సంటేజ్ ఆఫ్ రికవరి ప్రోగ్రసివ్‌గా ఉన్నదా? పర్సంటేజ్ హెచ్చుతోందా? తగ్గుతోందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— పర్సంటేజ్ ఆఫ్ రికవరి హెచ్చు అవుతూనే ఉన్నదండి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):— ఇటువంటి స్టాట్యుటరీ మోషన్స్ సభముందుకు వచ్చినపుడు—ఏదో ప్రవేశ పెడుతున్నాము; పాస్ చేయండి అని అనే దానికన్నా—వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఎందుకు ఇవ్వటంలేదు? ఈ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ఏరకంగా పనిచేస్తున్నాయి? ఆ వివరాలతో కూడిన అడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్లు మాకు ఇవ్వటంలేదు. ఏదో ఒక సంవత్సరంనాటి లెఖ్ఖలు మాత్రమే ఇస్తున్నారు. ఏఏ ఇన్‌స్టిట్యూషన్స్, ఏఏరకంగా ఉంటున్నవో ఒక చిన్న నోట్ అయినా ఇస్తూ, యీ స్టాట్యుటరీ మోషన్ ఇక్కడకు తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అన్ని ప్రయిమరీ మార్టిగేజ్ బ్యాంక్స్‌కు సంబంధించిన వివరాలా? లేక, ఒక్క సెంట్రల్ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్‌కు సంబంధించిన వివరాలా?

శ్రీ పి. సుందరయ్య:— అన్నింటికీ సంబంధించిన వివరాలు — లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ఏఏ జిల్లాలో ఏఏరకంగా పనిచేస్తున్నాయి? ఈ గ్యారంటీ ఇంక్రీజ్ చేసినందువల్ల, ఇంక ఏరకంగా ఉపయోగపడుతుంది? దానికి సంబంధించిన వివరాలన్నీ ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఈ మోషన్‌లో ఏమీ అబ్‌జక్షనబుల్ లేదు. రేపు బడ్జెట్ చర్చలలో, కో-ఆపరేషన్‌కు సంబంధించిన డిమాండ్ వచ్చినపుడు ప్రతిపక్ష నాయకులు కోరిన వివరాలన్నీ చెబుతాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):— ఆంధ్ర, తెలంగాణా బ్యాంక్స్ అమాల్గమేట్ అయినట్లు మంత్రిగారు చెప్పారు. అమాల్గమేట్ అయినతర్వాత దాని పొజిషన్ ఏమిటి? దీనిక్రిందఉన్న ప్రయిమరీ సొసైటీలు ఎంతవరకు పెరిగాయి? ఎందువల్ల యీ గ్యారంటీని పెంచవలసివచ్చింది? దానికి సంబంధించిన భోగట్టా ఇవ్వకుండా, ఇది అంగీకరించండి అని కోరటం సరైందికాదు. మేము అడిగింది 45 లక్షలు మాత్రమే కాబట్టి అంగీకరించండి అని కోరటం సరైందికాదు. 45 లక్షలే కాదు; 100 లక్షలు ఇవ్వాలవేది నా ఉద్దేశం. ఎన్ని ప్రయిమరీ సొసైటీస్ అభివృద్ధిచెందినవి? వాటికి ఎంత లోన్ కావలసిఉంటుంది? మొదలైన వివరాలేమీ చెప్పకుండా, దీనిని అమోదించమని మాముందుపెట్టటం భావ్యంగా ఉండదేమోనని నేను అనుకొంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— లోన్ ఫెసిలిటీస్ ఎక్కువ కావాలనేది నిర్వివాదము. "వర్కింగ్ ఆఫ్ ది ప్రయిమరీ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్" జనరల్‌గా ఒక రెవ్యూలాంటిది ఇవ్వసుంటే ఇస్తాను. అయితే ఎన్ని ప్రాథమిక సొసైటీలు

ఎక్కువగా ఏర్పాటుచేశారనేది? మొదలైన వివరాలన్నీ బడ్జెట్ డిమాండ్స్ సందర్భంలో తెలియజేయడమవుతుంది. ఇప్పుడు గ్యారంటీని మనం హెచ్చు చేయటంతప్ప, యీ రిజల్యూషన్‌లో ప్రత్యేకంగా ఏమీ లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ప్రభుత్వం ఒక అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులో 11 సొసైటీలను ఎక్కువ చేశామని చెబుతున్నారు. 11 సొసైటీలకు 45 లక్షలు ఎందుకు కావలసివచ్చిందోకూడ ప్రభుత్వం చెప్పవలసిఉంది. మిగిలిన సొసైటీలలో కూడ వ్యాపారం పెరుగుతోంది కాబట్టి, మొత్తం లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ యొక్క అవసరం పెరుగుతోంది కాబట్టి, 45 లక్షలేకాదు; ఇంకా 100 లక్షలు కావాలని చెబితే బాగుంటుందికాని "వివరాలు తర్వాత ఇస్తాము; ఇప్పటికి అంగీకరించండి" అని అనటంమాత్రం సరైందికాదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—955 లక్షలవరకు ఇదివరకే ఇస్యూచేశాము. 1,000 లక్షల లిమిట్‌కు ఇదివరకు అసెంబ్లీ ఒప్పుకొన్నది. ఇక, 45 లక్షలు మాత్రమే మార్జిన్ ఉన్నది. అది చాలదు. 1,500 లక్షలకు ఇంక్రీజ్ చేయాలి. 1,500 లక్షలకు ఎందుకు ఇంక్రీజ్ చేయాలంటే—స్టేటు గవర్నమెంట్‌కు ఇవ్వవలసింది—హైదరాబాద్ సెంట్రల్ మార్టిగేజ్ బ్యాంకు తీసుకొన్నది—104 లక్షల అప్పు తీర్చాలి. స్టేట్ బ్యాంక్ దగ్గర తీసుకొన్నది గవర్నమెంట్ దగ్గర తీసుకొన్న కేష్ క్రెడిట్ కూడ 140 లక్షల అప్పు తీర్చాలి. ఇదిగాక అదనంగా వారు 200 లక్షలు డిబెంచర్స్ ఫ్లోట్ చేయాలనుకొంటున్నారు. ఇదంతా కలిపి మొత్తం 1,400 లక్షలు అవుతుంది. ఇంకొక 100 లక్షలు మాత్రమే మార్జన్ ఉంటుంది. కాబట్టి 1,000 లక్షలనుండి 1,500 లక్షలకు యీ గవర్నమెంట్ గ్యారంటీని ఎన్‌హాన్స్ చేయాలని ప్రభుత్వము కోరుతున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— మెంబర్సునుండి రావలసినటువంటి ఇన్‌స్టాల్‌మెంట్స్ ఓవర్‌డ్యూస్ సంవత్సర సంవత్సరానికి పెరిగిపోతున్నవి. 1958 లో 1 లక్ష 76 వేలు ఉంటే, 61 లో 2 లక్షల 7 వేలు అయినది. ఓవర్‌డ్యూస్ పెరిగిపోతున్నవి. ఇప్పటికి ఓవర్‌డ్యూస్ ఎంత రావాలి? ఓవర్‌డ్యూస్ లేకుండా చేయటానికి గవర్నమెంట్ ఏదైనా ఆలోచిస్తున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఓవర్‌డ్యూస్ కలెక్ట్ చేయటానికి చేయవలసిన ప్రయత్నం చేస్తూనే ఉంటారు. మనం ఇచ్చేటటువంటి క్రెడిట్ కూడ ఎక్కువై పోతోందికదా?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—"ఇందులో ఒక గ్యారంటీ విషయమే అడుగుతున్నాము; అంచేత డిటెయిల్స్ అన్నీ తేలేదు. బడ్జెటప్పుడు తెస్తాము"—అని అంటున్నారు. గ్యారంటీ ఎటువంటి వారికి ఇస్తాము అన్నది మా అందరి పాయింట్. మనం సవ్యంగా నడిపిస్తున్నటువంటివారికి ఇస్తున్నామా? అన్నది మా పాయింట్. ఓవర్‌డ్యూస్ పెంచేసి, తమ ఇష్టం వచ్చినవారి దగ్గరనుండి

రికవర్ చేసి, మిగిలినవారి దగ్గరనుండి వసూలు చేయకుండా వదలిపెట్టే పనులు ఏమన్నా జరుగుతున్నాయా? జరుగుతుంటే ఎంతవరకు జరుగుతున్నాయి?— మొదలైన వివరాలతో ప్రభుత్వము ఒక రిపోర్టు ఇచ్చినట్లయితే మెంబర్స్ అందరికీ సంతృప్తికరంగా ఉండును. కాని బడ్జెట్ డిమాండ్స్‌వరకు ఆగండి అంటున్నారు. ఈ లోపునే ఒక స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేస్తే చాలా బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— ఆంధ్ర మార్ట్‌గేజ్ బ్యాంక్‌కు, హైదరాబాద్ మార్ట్‌గేజ్ బ్యాంక్‌కు ఎంతవరకు గ్యారంటీ ఇచ్చారు? ఆ ఇచ్చినదానిలో ఇంతవరకు ఎంత వాడారు? అన్న ఒక సమస్య ఉన్నది. (No amounts were sanctioned) అని ఒకచోట ఉన్నది. హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ మార్ట్‌గేజ్ బ్యాంక్ మూసీప్రాజెక్టు క్రింద 25 లక్షలు రైతాంగానికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ గ్యారంటీ చేసింది. అది ఎంతవరకు ఇచ్చారు? ఆసంగతేమీ తెలియకుండా, తిరిగి దీనికి మళ్లీ గ్యారంటీ ఎందుకు ఇవ్వాలి? మనం ఇంటరెస్టు 5 పర్సెంట్‌కు గ్యారంటీ ఇస్తున్నాము. 5 పర్సెంట్‌కు గ్యారంటీ ఇవ్వవలసిన అవసరం నాకు అగుపడటంలేదు. ప్రభుత్వం 4 పర్సెంట్‌లోనే లోన్సు తీసుకు వస్తున్నది. డిబెంచర్స్‌కోసం 5 పర్సెంట్ ఇంటరెస్టు ఇవ్వవలసిన అవసరం ఎందుకు వస్తున్నది? ప్రభుత్వం ఆవిధంగా ఎందుకు ఆలోచిస్తున్నది? ఇంకోచోటనుండి డబ్బు రావటంలేదా? లేదా, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్‌కు ఉన్నటువంటి గౌరవం ఏదైనా తగ్గిందా? మార్కెట్ రేట్ తగ్గితే, వారు ఇంటరెస్టు రెయిజ్ చేయటం మామూలు. ఇవాళ లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్‌కు క్రెడిట్ దెబ్బతిన్నదని ఎవరూ అనుకోవటంలేదు. అటువంటప్పుడు దానికి 5 పర్సెంట్‌వరకు ఇంటరెస్టు ఎందుకు ఉంచాలి? ఇంగ్లండ్‌లో బాంక్ రేట్ పెంచారు; మళ్లీ వెంటనే ఆరు నెలలలో తగ్గించివేశారు. అలాగే ఇండియాలోకూడ బాంక్ రేట్ పెంచి, మళ్లీ తగ్గించారు. ఈవిధంగా తగ్గిస్తున్న టైములో, మనమింకా పాతపద్ధతులలోనే— 5 పర్సెంట్ ఇంటరెస్టు ఉంచటం సరైందికాదు. ఇవాళ ఎక్కడపడితే అక్కడ అప్పులిచ్చేవారున్నారు. చిన్నవారు డబ్బుకు ఇబ్బంది పడుతున్నప్పటికీ, పెద్దవారెవరూ డబ్బుకు ఇబ్బంది పడటంలేదు. డబ్బంతా ఎక్కడ ఇన్‌వెస్టు చేయాలా అని ఆలోచిస్తూ, డబ్బు మూటలు కట్టుకొని తిరుగుతున్న పెద్దవారు, పెట్టుబడిదార్లు ఉండగా, డిబెంచర్స్ 5 పర్సెంట్ వడ్డీతో గ్యారంటీ ఇచ్చేపద్ధతి ఎందుకు తీసుకురావలసివచ్చింది? దీంట్లో లాభాలగురించి మాకు ఒక చిన్న నోట్ ఇచ్చారు. ఆ నోట్‌లో "Prior to the amalgamation of the Andhra Co-operative Central Land Mortgage Bank and the Hyderabad Co-operative Central Land Mortgage Bank, the total profit earned by the two Banks during 1960-61 was Rs. 8,11,313. 88 n.p." అని ఉంది. దానికి డిటెయిల్స్ ఇచ్చారు. దానినిబట్టి చూస్తే, ఆంధ్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్‌కు ఒక లక్షా, 70వేల రు.లు మాత్రమే ఆదాయం వచ్చిందని

హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్ కు 6 లక్షల 90 వేల ఆదాయం వచ్చిందని తెలుస్తున్నది. ఆంధ్ర బ్యాంక్ కు తక్కువ లాభం వచ్చినట్లు చూపించారు. అలా జరగటానికి కారణం ఏమిటి? హైదరాబాద్ బ్యాంక్ ఎందువల్ల సౌండ్ గా ఉన్నది? ఆంధ్ర బ్యాంక్ ఎందువల్ల తక్కువ లాభంతో నడుస్తున్నది? ఈ రెండు పాయింట్స్ తెలియాలి. ఆ రెండూ తెలిస్తే గాని, మనం ఎందుకు హెచ్చు గ్యారంటీ ఇస్తున్నామో బోధపడదు. కాబట్టి ప్రభుత్వం వాటికి సంబంధించిన డిటెయిల్స్ ఇచ్చి, హెచ్చు గ్యారంటీ ఇవ్వటానికి మా దగ్గరనుండి అప్రూవల్ తీసుకొంటే, అది మరింత క్రమబద్ధం అవుతుందేమో. 'Debentures liability to an extent of Rs. 279 lakhs' మద్రాసులో ఉండినది. దానిని తీసుకువచ్చామన్నారు. "Guarantee is to the debenture holder in respect of the principal and interest on the debentures" అన్నారు. The extent of guarantee so far covered is Rs. 851 lakhs అని ఇదివరకు మనకు ప్రజంట్ చేసిన బడ్జెట్ లో వివరంగా చెప్పారు. ఇప్పుడు ఆ గ్యారంటీకి ఏచిక్కు వచ్చింది? లేక ఇంకా అదనంగా గ్యారంటీ ఇవ్వవలసి వచ్చిందా? లేక ఇంకా ఎక్కువ డబ్బు తీసుకురావలసి వచ్చిందా? ఏ ఏ సొసైటీలకు అప్పులు ఇవ్వటానికి డబ్బు తక్కువైతే, ఇది తీసుకువస్తున్నారు? జిల్లా సొసైటీల అడ్మినిస్ట్రేషన్ ఎట్లా ఉన్నది? అక్కడ ఉన్న Directors Board వాళ్ళు కూడ, "మనం ఉన్న వాటిలో యిచ్చివేస్తే తరువాత రాకపోతే బ్యాంకి కనుక ఫరవాలేదు" అని, "గవర్నమెంటు తిన్నప్పటికీ ఫరవాలేదు" అని బ్యాంకి అనుకొనే పద్ధతి ఉన్నదా? ఏమైనా సమగ్రమైన వివరాలు రాకపోయినట్లయితే చేయడం న్యాయం కాదు. తమరుకూడ ఆలోచించి information యిచ్చిన తరువాత pass చేయిస్తే బాగా ఉంటుందేమోనని మనవి చేస్తున్నాను. దీనిలో చాల doubts create కావడానికి అవకాశాలు ఉన్నాయి. లోపలికి పోయిన కొద్దీ యింకా వచ్చేటట్లు ఉన్నాయి. Debentures కు హామి యివ్వడంలో ఎవరికి అభ్యంతరంలేదు. కాని solvent గా వుండాలి. interest తక్కువ ఉండాలి. Margin of interest banks ఎక్కువ తీసుకొనేటట్లుగా ఉండకూడదు. మనం ఎంత అయితే guarantee యిస్తామో ఆ ప్రయోజనం క్రింద ఉండే రైతాంగానికి కలిగినప్పుడే mortgage banks యొక్క ఉపయోగం ఉంటుంది. కాని నడుమ Administration charges కు అని T. As. కు అని వీటిలోనే ఖర్చు చేసేటట్లయితే అది న్యాయంకాదు. అందువల్ల ఆ guarantee విషయం ఏమి చెపుతారో చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు హామి యివ్వమని కోరారు. మేము information కావాలని కోరినప్పుడు general debate లో చెపుతామని దాటివేయడానికి చూస్తున్నారు. 5% హామి యిస్తామని దీనిలో చెప్పారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు స్పష్టంగా చెప్పారు. 5% హామి యివ్వాల్సిన అవసరం ఎందుకు ఏర్పడిందో, యింత ఎక్కువ వడ్డీ రేటు

ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చినదో వారు వివరంగా చెప్పారు. ఇది అన్యాయం అని పెంచడం సరైన పద్ధతి కాదని చెప్పారు. 5% చొప్పున Debentures కు హామి యిస్తున్నామని, ఎక్కువ వడ్డీ యిస్తున్నామని అన్నారు. రైతుల దగ్గర వసూలు చేసేటప్పుడు కూడ ఈ మధ్యన వడ్డీ రేటును చాల పెంచినట్లు తెలుస్తున్నది. వాయిదాల వారీగా వచ్చినప్పుడు 9% వరకు, 10% వరకు పెంచారు లేదని అంటే కాదు. 20 సంవత్సరాలపైన వాయిదాల వారీగా తీర్చేటప్పుడు ఎంత వడ్డీ ఉన్నదో స్పష్టంగా లెక్కవేసి చెప్పండి. 9% కన్న ఎక్కువ ఉన్నదని నాకు తెలుసు. Banks కు లాభాలు తగ్గుతున్నాయని అనుకున్నప్పుడల్లా ఈ విధంగా పెంచడం జరుగుతోంది. ఇటుప్రక్క Banks కు వడ్డీ రేటు పెంచడమే కాకుండా సామాన్య రైతులు అప్పులు కావాలని కోరినట్లయితే వాటికి కూడ వడ్డీ పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతోంది. అటువంటి అవకాశం Mortgage Banks కు యివ్వడం సరైన విధానం కాదు. బాగా ఉన్నవారికే యింకా పెట్టి లేనివారిదగ్గర ఈ ప్రకారం వడ్డీ రూపంలో, పన్నుల రూపంలో నోళ్ళూడగొట్టి వసూలు చేసే పద్ధతి మాని వేయాలి. వడ్డీ రేటును తగ్గించాలి. ప్రభుత్వం ప్రతిసారి శాసనసభలో చెపుతున్నారు. రైతులు అప్పుకోసం ప్రయత్నం చేస్తే కనీసం మూడు మాసాలలో వారి అప్పు పరిష్కారం అయ్యేటట్లు చేస్తామని దానికి తగిన చర్య తీసుకొంటామని, అందుకు అవసరమైన departmental సహాయం చేస్తామని ప్రభుత్వంవారు చెపుతున్నారు. బహుశః యివ్వాళ కూడ మంత్రిగారు అటువంటి వాగ్దానం చేస్తే చేయవచ్చు, కాని ఆచరణలో జరగడంలేదు. 9 మాసాలు కనీసం పడుతున్నది. ఎందుకు యింత జాప్యం జరుగుతున్నదో అర్థం కావడం లేదు. భూములు మరమ్మతు చేసుకోవాలని అప్పు కోసం వెడితే 9 మాసాల వరకు ఈ సమస్య పరిష్కారం కాదు. వారి చుట్టూ తిరిగే ఖర్చులు అన్నీ కలుపుకుంటే బైట మార్వాడీ దగ్గర తెచ్చుకొనే అప్పుకన్న యిదేమి తక్కువకాదు. మార్వాడీ వద్ద వెంటనే తీర్చాలి. ఇక్కడ 20 సంవత్సరాల వాయిదాలలో తీర్చాలి. అంతకుతప్ప మరేమి కనబడడంలేదు. ఇది అనుభవంతో చెపుతున్నాను. కాలయాపన జరుగకుండా అప్పుకోసం పిటిషన్ పెట్టిన తరువాత మూడు మాసాలలో పరిష్కారం అయేటట్లు చూడాలి. ప్రభుత్వం ఎంత హామి యిచ్చినప్పటికీ బ్యాంక్సు అటువంటి చర్య తీసుకోకపోతే దానిమీద ప్రజలకు విశ్వాసం పోతుందని చెపుతున్నాను. Land Mortgage Banks యొక్క సంఖ్య ప్రభుత్వంవారు యిచ్చిన report లో చెప్పారు. తెలంగాణాలో 6 పెట్టారట ఆంధ్రలో 5 పెట్టారట గత సంవత్సరంలో "Banks కొత్తగా register చేశారట" అంటే చాల తక్కువ అని అర్థం అవుతున్నది. 100 లక్షల రూపాయలు కావాలని కోరుతున్నారు గాని Banks యొక్క వ్యాపారాన్ని వృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం లేదని స్పష్టంగా అర్థం అవుతున్నది.

అదికూడ సరైనది కాదని, ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని, సొసైటీస్ యొక్క సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య చాలదని యింకా ఎక్కువ చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం debentures తీసుకోమని వ్యాపారం చేసుకునే పెద్దలకు మాత్రం హామి యివ్వడం జరుగుతోంది. గాని వారు దానిని సక్రమంగా వినియోగించే పద్ధతులు కలుగ జేయడం లేదు. వారు సక్రమంగా వినియోగించేటట్లుగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. Departmental గానే కాకుండా, Non-Official bodies ను కూడ ప్రోత్సహించి దీనిని విస్తృత పరచడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి, అలా చర్య తీసుకోకపోతే పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు over dues పెరిగే బ్యాంకుగా తయారు అవుతుందిగాని, అంతకంటె వేరే ఏమి కాదని నా అనుభవంతో చెపుతున్నాను. సభ్యులను చేర్చుకొనేటప్పుడుకూడ చేర్చుకోవడం లేదు అని చాలచోట్లనుంచి తెలుస్తున్నది. మనం యిన్ని సౌకర్యాలు కలిగించేటప్పుడు ప్రతివాడికి అందులో చేరే అవకాశం ఎందుకు కలుగజేయడం లేదో ప్రభుత్వం ఆలోచించాలి. సభ్యులను చేర్చుకొనేటప్పుడు Director recommend చేయాలని చెప్పారు. Director recommend చేయకపోతే, Director కు అనుకూలంగా లేకపోతే అతను సొసైటీలో చేరడానికి వీలు లేదు అని చేరనీయకుండా చేసే అవకాశాలు కూడ ఉన్నాయి. చేరినా అప్పు రాకుండా చేసినటువంటి ఘట్టాలుకూడ అనేకం ఉన్నాయి. అనేకమంది సభ్యులు దానిలో చేరినప్పటికీ వారికి అప్పురాకుండా ఉండే పరిస్థితులు అనేకం కలుగ జేస్తున్నారు. సొసైటీలో చేరడానికి petition పెట్టి ముందుకువచ్చిన వారందరినీ సభ్యులుగా చేర్చుకొని, వారందరికీ అప్పులు లభించే సౌకర్యం కలుగజేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. అట్లా చేసినప్పుడే Land Martgage Bank కు ప్రభుత్వం యిచ్చే హామీలు సద్వినియోగం అవుతున్నాయని అనుకోగలుగుతాము. అలా సద్వినియోగం అయ్యేటట్లు ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను. ఆంధ్ర తెలంగాణా Merge అయినాయని మంత్రిగారు చెప్పారు. సంతోషమే. తెలంగాణాలో Land revenue ను base చేసి అప్పు యివ్వడం జరుగుతోంది. Land revenue basis గా కాకుండా భూమి యొక్క విలువనుబట్టి అప్పు యివ్వాలి. ప్రభుత్వంవారు పన్ను వేసేటప్పుడు భూమియొక్క విలువ పెరిగింది అంటారు. Land Mortgage Bank లో అప్పులు యిచ్చేటప్పుడు భూమియొక్క విలువ కాకుండా శిస్తును దృష్టిలో పెట్టుకొని శిస్తుకు యిన్నిరెట్లు యివ్వాలని అంటే-రైతుకు వచ్చేది చాల తక్కువ అని చాల స్పష్టంగా తెలుస్తున్నది. ఈనాడు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని అప్పు యిచ్చేటటువంటి మొత్తమును నిర్ణయించడానికి పూనుకోవాలి. ఆ clause ను మార్చాలి. ప్రభుత్వం ఆంధ్రకు సంబంధించినంతవరకు మార్చింది. అదేవిధంగా తెలంగాణాకు సంబంధించినదికూడ మార్చాలి. మార్చినప్పుడే యిది రైతులకు ఉపయోగపడడానికి అవకాశం ఉన్నది.

ప్రాజెక్టు area ల లోని భూములయొక్క అభివృద్ధికొరకు చాల ఎక్కువగా రైతులు ముందుకు వస్తున్నారు. చాలచోట్ల చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టడం జరుగుతోంది. అక్కడ ఉన్నటువంటి చిన్న చిన్న రైతులు భూములను మరమ్మతు చేసుకోవాలంటే తమ భూములలో కొంతభాగం అమ్మితేనే తప్ప ఆ భూమిని మరమ్మతు చేసుకోడానికి వారికి గత్యంతరం కనబడడం లేదు. Land Mortgage Bank ను అక్కడ పెట్టి రైతు లందరికీ సహాయపడి ఆ భూములను మరమ్మతు చేసుకొనేందుకు సౌకర్యం కలిగించాలి. ఎక్కడైతే ప్రాజెక్టు కడతారో ఆ ప్రాజెక్టు పరియాలో Land Mortgage Bank ప్రత్యేకంగా ఏర్పాటుచేసి రైతులకు ఎక్కువగా డబ్బు యిచ్చి భూములను మరమ్మతు చేసుకోడానికి సౌకర్యం కలిగించాలి. అలా చేయకపోతే బీద ప్రజానీకం దగ్గరఉండే భూమిలో కొంతభూమి డబ్బు ఉన్నటువంటి భాగ్యవంతులకే పోయే ప్రమాదం ఉన్నది. ఆ ప్రమాదంనుంచి రక్షించడంకొరకు Land Mortgage Bank ను అక్కడ ఏర్పాటుచేసి పనిచేయించాలని కోరుతున్నాను.
Land Mortgage Banks ను విస్తృత పరచాలి. "Banks ఏర్పాటు చేశారని చెప్పారు," కనీసం Block కు ఒక Land Mortgage Bank ను పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అలా కాకపోతే ముందు కనీసం తాలూకాకు ఒకటి అయినా పెట్టాలని మా కోరిక. రైతులకు Co-operative Societies తరువాత Land Mortgage Banks ఎక్కువ ఉపయోగ పడతాయి. వీటిని విస్తృతపరచడానికి పూనుకొని వడ్డీరేటును తగ్గించడానికి ప్రభుత్వంవారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు* :— అధ్యక్షా! దీనిలో హామీని పదిహేను వందల లక్షలకు పెంచినట్లు తెలియజేశారు. మూడవ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరము వచ్చేప్పటికి దీనిని ఆరు కోట్లవరకు పెంచుతామని ప్రభుత్వమే చెబుతున్నది. అయితే, యీ సంవత్సరము పెంచిన విధముగానే వచ్చే సంవత్సరము కూడా పెంచుకుంటూ పోతారా? లేక ఒక సమగ్రమైన బిల్లును తీసుకురావడం ద్వారానో, లేక ఒక జి. ఓ. ద్వారానో ఏవైనా మార్గాలు సూచించే పద్ధతి అవలంబిస్తారా? మంత్రిగారు యీ విషయాన్ని తెలియజేయవలసిన అవసర మున్నదని మనవి జేస్తున్నాను. అంతేగాక, యీ లాండ్ మార్టిగేజ్ బాంక్స్, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ ఒక ముఖ్యమైన, ప్రధానమైన ఆశయాన్ని సాధించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయనే విషయం ప్రభుత్వం మరువ కూడదు. కాని, ఆచరణలో అందుకు భిన్నంగా జరుగుతున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. వడ్డీ వ్యాపారమంతా మార్వాడీలు, పెద్దపెద్ద భూస్వాముల చేతులలో వుండి వారు రైతులను పీడిస్తూ వుంటే, వారిని ఆ పీడనుండి కాపాడ డానికి యీ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ఏర్పడ్డాయి. కాని, దురదృష్టవశాత్తూ యీనాడు యివన్నీ వడ్డీ వ్యాపారస్థుల చేతిలోకి వెళ్ళిపోయాయి. వారు వడ్డీ వ్యాపారం చేస్తున్నామని బోర్డు పెట్టకపోవచ్చు. కాని ఆచరణలో జరుగుతున్న

వ్యవహారం మాత్రం అదే. పెద్దపెద్ద భూస్వాములు డైరెక్టర్సుగా వుండి, పెద్దపెద్ద మొత్తాలు స్వాహా చేసి, ఎక్కువ వడ్డీలను రైతాంగానికి, మిగతా ప్రజానీకానికి యిచ్చి వారిని దోచుకుంటున్నారు. దీనిని వెంటనే అరికట్టడానికి ప్రభుత్వం మార్గాలు ఆలోచించవలసి వుందని మనవి చేస్తున్నాను. 1971 వ సంవత్సరము లోపల నూటికి యాభై వంతులు అప్పులు క్రెడిట్ సొసైటీల ద్వారాను, లాండ్ మార్టిగేజ్ బాంకుల ద్వారాను యిచ్చే పద్ధతిని తీసుకు రావలయు ననుకుంటున్నట్లు ప్రభుత్వం చెబుతున్నది. కాని, దీనిలో ఏమాత్రం అభివృద్ధికూడా కనబడడం లేదు. ఈ కార్యక్రమం చాలా మందకొడిగా నడుస్తున్నది. ఈ లాండ్ మార్టిగేజ్ బాంకులనుండి అప్పులు ఎవరికి ఎక్కువగా వెడుతున్నాయనే దానికి సంబంధించిన లెక్కలను నేను తమ ఎదుట పెట్టగలను. వాటిని పరిశీలించినప్పుడు, పెద్దపెద్ద వారికి తప్ప, చిన్నవారికి, అప్పులు అవసరమైనవారికి యివి వెళ్ళడం లేదనే విషయం అందరికీ స్పష్టమౌతుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించబడిన లక్ష్యాల కనుగుణంగా యీ సొసైటీలను తీర్చిదిద్దాలిగాని, ఇంకా బ్రిటిష్ ప్రభుత్వం నడిపిన పద్ధతిలోనే నడపడానికి ప్రయత్నించడం సరియైన విధానం కాదు. పదిహేను సంవత్సరాలు గడిచినప్పటికి ఇంకా అదే పద్ధతిలో వెళ్ళాలనడం శోచనీయం. ఇదేవిధంగా ఇకముందుకూడా సాగించినట్లయితే, పదిహేను సంవత్సరాలు కాదు, నూటయాభై సంవత్సరాలు గడిచినప్పటికి, అభివృద్ధి సాధించలేమని మనవి చేస్తున్నాను అందువలన, యీ విధానాన్ని మార్చి, ఎక్కువ సొసైటీలు స్థాపించి, ఎక్కువగా అప్పులు యిచ్చే అవకాశాలు కల్పించడానికి ప్రయత్నించవలసి వుంది. ప్రజానీకానికి యివి ఉపయోగపడేట్లు, అందుబాటులో వుండేట్లు ఏర్పాట్లు చేయాలి. వడ్డీరేటు విషయం చెప్పారు. '....not exceeding 5% per anuum. ..'. అన్నారు. ఈ సమయంలో యిది వరకు ఎంత వడ్డీరేటు డిబెంచర్సుపై ఫ్లోట్ చేశారనేదికూడా గమనించవలసి వున్నది. అది, 4, 4½, 4¼ శాతంకంటె ఎప్పుడూ ఎక్కువ లేదు. ఒక సంవత్సరం మాత్రం అయిదు శాతముందనుకుంటాను. అందువలన, యిప్పుడు ప్రత్యేకంగా '....not exceeding 5% ....' అని పెట్టవలసిన అవసరం లేదు. దీనిని 4½ శాతానికి లిమిట్ చేస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను. ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా మంత్రివర్గాన్ని కోరుతున్నాను. ఈ సందర్భములో లాండ్ మార్టిగేజ్ బాంక్సుకు ఎక్కడనుండి డబ్బు వస్తున్నదనే విషయంకూడా ఆలోచించాలి. ముఖ్యంగా, ప్రైవేటు వ్యక్తులనుండి మాత్రమే వస్తుందనడం పొరపాటు. అయితే, పూర్తిగా గవర్నమెంటు ఫైనాన్సెస్ పైననే ఆధారపడడం కూడా మంచిది కాదని అనుకుంటున్నాను, రిజర్వుబ్యాంకు గ్యారంటీ చేస్తున్న మొత్తాన్నిగూర్చికూడా ఆలోచించండి. ఇతర రాష్ట్రాలకు ఏ విధంగా వస్తున్నదో గాని, మన రాష్ట్రానికి సంబంధించిమాత్రం నేను మనవి చేస్తాను. డెఫినిట్‌గా ఇంత పర్సెంటేజి రిజర్వుబ్యాంకు గ్యారంటి చేస్తున్నట్లుగా హామీ ఏమీ వుండడంలేదు. ఆ విధమైన హామీ వుండవలసిన అవసరమెంతయినా వున్నదని మనవి జేస్తున్నాను.

అంతేగాక, లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ నుండి కూడా మన మెంతో డబ్బు తీసుకువస్తున్నాం. గత సంవత్సరం పదిలక్షల రూపాయిలు తీసుకువచ్చినట్లు నాకు గుర్తు. కోట్లకొలది వచ్చే యీ డబ్బును ఏ డాల్మియాలకో యివ్వడం కాకుండా, లాండ్ మార్టిగేజ్ బ్యాంకులు, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలకు యిచ్చేందుకు మనం ఆందోళన చేయవలసిన అవసర ముంది. వారినుండి కూడా యింకా ఎక్కువడబ్బు పొందడానికి కృషి చేయాలని మనవి జేస్తున్నాను. ఈ విషయం యీ మధ్య ప్రభుత్వానికి అందజేయబడిన అనేక రిపోర్టులలో తెలియ జేయడం కూడా జరిగింది. ఈ విధంగా ఎక్కువ డబ్బు లాండ్ మార్టిగేజ్ బ్యాంకులకు యిచ్చినట్లయితే ఎక్కువమందికి అప్పు దొరుకుతుంది. తద్వారా వీటి స్థాపనోద్దేశంకూడా నెరవేరుతుంది. ఇంక డిస్‌బర్స్‌మెంట్ ఆఫ్ లోన్సుగూర్చి కూడా యీ సమయంలో ఆలోచించవలసివుంది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి నేను కొన్ని వివరాలు యిస్తాను. 1953-54 వ సంవత్సరములో రు. 43.33 లక్షలు వుంటే, అది 59-60 కి 111.29 లక్షలు అయినది. అంకెలలో దీనిని 300 శాతం అని అంటే అనుకొనవచ్చును. నిజానికి మన ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని ఆలోచించినపుడు యిది ఏమంత పెద్ద మొత్తం కాదు. అయితే, యీ అప్పులు ఎవరికి వెడుతున్నాయి; అవసరమున్న చిన్నవారికి వెళుతున్నాయా, లేక పెద్దవారికి వెడుతున్నాయా? అని జాగ్రత్తగా పరిశీలిస్తే, ఖచ్చితంగా యీనాడు లాండ్‌మార్ట్‌గేజ్ బాంక్స్ పెద్దవారికే ఉపయోగపడుతున్నాయనేది స్పష్టపడుతుంది. అవరసమైన వారికి మాత్రం యీనాడు అప్పులు దొరకడంలేదు. దీనికి కారణం యివన్నీ పెద్ద పెద్ద భూస్వాముల చేతులలో వుండడమే. ఉదాహరణకు నేడు కృష్ణా జిల్లాను తీసుకోండి. వారికి యిష్టమైతే అప్పుయిస్తారు. లేక పోతే నెత్తిమీద గుడ్డవేసుకొని పొమ్మంటారు. డైరెక్టరుకు యిష్టంలేకపోతే అప్పులు రాని సంఘటనలు అనేకం వున్నాయి. ఈపరిస్థితులను మార్చవలసిన అవసరం ఎంతయినావుంది. అంతే కాదు, ఎలక్షన్సులో తమకు ఓటు రాకపోతే అప్పులు రావడంకష్టం. ఈ విధంగా పొలిటికల్ పర్‌పసెస్‌కు కూడ వీటిని వుపయోగించుకుంటున్నారు. ప్రజలకు వుపయోగపడేవిధంగా వీటిని తీర్చిదిద్దవలసిన అవసరమున్నది. అప్పుయివ్వడానికి సంబంధించి కొన్ని కండిషన్స్ తయారుచేయండి. ఆ కండిషన్స్ గనుక వారు ఫుల్‌ఫిల్ చేస్తే తప్పకుండా వారికి అప్పు యిచ్చితీరాలని ఆదేశాలివ్వండి. అక్కడ వుండేవారు గుమాస్తాలుగా యీ విషయాలను చూడాలితప్ప, డిస్క్రిమినేట్ చేసే పద్ధతిలో వ్యవహరించడం పనికిరాదు. ఆ విధంగా కండిషన్స్ అన్ని వారు ఫుల్‌ఫిల్ చేసినప్పటికి, వారు అప్పు యివ్వకపోయినట్లయితే, అప్పుడు వారు రిజిస్ట్రారుకు అప్పీలు చేసుకునే అవకాశంకల్పించాలి. కో-ఆపరేటివ్స్‌కు సంబంధించి యిటువంటి సవరణ నొకదానిని మనం యిదివరకు అంగీకరించాము. మెంబర్‌షిప్ రెఫ్యూజ్‌చేస్తే రిజిస్ట్రార్‌కు అప్పీల్‌చేసుకునే అవకాశంకల్పించారు. అదే విధంగా యిక్కడ కూడ దానిని ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని

మనవిజేస్తున్నాను. దీనిని గూర్చి వెంటనే ఆలోచించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లెక్కలు గనుక పరిశీలించినట్లయితే అప్పులు పొందుతున్న వారు 'చిన్నవారు' కాదు. ఎక్కువ మొత్తాలు, ఎక్కువ అప్పులు 'పెద్దవారికే' వెడుతున్నాయి. దీనివలన ప్రభుత్వం యొక్క ఉద్దేశమే నెరవేరడం లేదని, ప్రజలయొక్క అవసరములు తీరడం లేదని నేను మరొకసారి మనవిజేస్తున్నాను. 500 రు.ల చొప్పున అప్పు తీసుకున్న వారి సంఖ్య 1958–59 లో 227 వుంది. 59–60లో ఆ సంఖ్య 280 అయినది. ఆ విధంగా యివ్వబడిన మొత్తం 58–59లో 91,550 రు. లు వుంటే, 59–60 లో రు. 1,20,655 అయినది. అలాగే పదివేల రూపాయిలపైన తీసుకున్న వారి సంఖ్య కూడా చూడండి. వారి సంఖ్య 58–59 లో 7 వుంటే, 59–60 లో 17 కు పెరిగింది. అంతేగాకుండా, వారు తీసుకున్న అప్పుకూడా గమనించండి. అది, 88 వేల రూపాయిల చిల్లర నుండి, రెండు లక్షల పదకొండు వేలకు పెరిగింది. అదే విధంగా ప్రతి ఐటమ్‌లోను యీ విషయాన్ని గమనించవచ్చు. అయిదువందల నుండి వెయ్యి రూపాయిల లోపల అప్పు తీసుకొన్న వారి సంఖ్య 746 నుండి 1004 కు పెరిగింది. వారు తీసుకొన్న అప్పు ఆరు లక్షల నుండి 8 లక్షలకు పెరిగింది. వెయ్యి నుండి రెండు వేలకు తీసుకున్నవారి మొత్తం 19 లక్షల నుండి 28 లక్షలకు పెరిగింది. వారి సంఖ్య కూడా అదే మోతాదులో పెరిగింది. రెండు వేల నుండి మూడు వేలు తీసుకున్న వారి సంఖ్య కూడా 14 లక్షల నుండి 17 లక్షలకు పెరిగింది. మూడు వేల నుండి నాలుగు వేలు తీసుకున్నవారు మొత్తం 12 లక్షలనుండి 15 లక్షలకు పెరిగింది. నాలుగు వేల నుండి అయిదు వేలు తీసుకున్నవారి మొత్తం 15 లక్షల నుండి 22 లక్షలకు పెరిగింది, వారి సంఖ్య కూడా అదే మోతాదులో పెరిగింది. చిన్న మొత్తాలు తీసుకున్న వారి సంఖ్య మాత్రం యీ విధంగా పెరగలేదు. ఈ విషయము తాము ప్రత్యేకంగా గమనించవలసి వుందని మనవిజేస్తున్నాను. వివరాలను జాగ్రత్తగా పరిశీలించినపుడు యీ విషయం స్పష్టంగా తెలుస్తుంది. పెద్ద పెద్దవారికో, ఎక్కువ అప్పులు తీసుకొనేవారికో యిది ఉపయోగ పడుతున్నది తప్ప చిల్లరమల్లరగా తీసుకునేవారికి ఉపయోగ పడడంలేదు. ముఖ్యంగా అట్టడుగున పడివున్న సన్నకారు రైతులకు ఎక్కువ ఉపయోగ పడేటట్లు చూడవలసిన అవసరం వున్నదని మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను.

రేట్ అఫ్ ఇంటరెస్టు విషయమున్నది. 1-5-1961 వరకు చూచుకుంటే, ప్రయిమరి లాండు మార్టిగేజిబ్యాంక్స్ 5½ పర్సంట్ అల్టిమేట్ బారోయర్ కు 6¾ పర్సంట్ వుంటే దానిని మళ్లా మార్చి అల్టిమేట్ బారోయర్ నుంచి 7 పర్సంటువరకు ఛార్జి చేయడానికి తీర్మానం చేసినట్లు అగుపడుతున్నది. 4 నుంచి 4½ పర్సంటు వరకు లోన్ ఫ్లోట్ చేస్తూ, అల్టిమేట్ బారోయరుదగ్గర 2½ పర్సంటు ఎక్కువగా ఎందుకు ఛార్జి చేయవలసి వస్తున్నదో నాకు బోధ పడడంలేదు. ఖర్చులుయెక్కువచేసుకొని, అవి రైతాంగం నెత్తిమీద రుద్దుడం సరైన పద్ధతి కాదు. మనం రేట్ ఆఫ్ ఇంట

రెష్టు పెంచకుండావుండే పద్ధతి చూడవలసి యున్నది. మంత్రిగారు 1,500 లక్షల వరకు కూడ హామీ యివ్వడం సరైన పద్ధతే. అందుకు మాకేమీ ఆభ్యంతరం లేదు. కాని, అది సద్విని యోగం అయ్యేట్లు చూడవలసిన అవసరం వున్నదని మంత్రిగారి దృష్టికి తెస్తూ నేను ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. ధర్మభిక్షం(నల్లగొండ):—అధ్యక్షా, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల ద్వారా మూసీ ప్రాజెక్టుల క్రింద వున్న రైతాంగానికి కూడ 22 లక్షుల వరకు యివ్వబడినదని చెపుతున్నారు. రైతులు భూస్వాములుగానో, కౌలుదారులుగానో మార్పిడులు జరిగిన భూములు చాలా వున్నాయి. పట్టాలు మార్పులు కాలేదని కారణంతో మార్ట్‌గేజ్ బ్యాంకులు అప్పులు యివ్వడం లేదు. మొత్తం యీ బ్యాంకులద్వారా బెనిఫిట్ అయినవారి సంఖ్యచూస్తే అది మెజారిటీ సంఖ్యగా లేదు. గత రెండు జమాబందీలలోను కూడ ఏక్‌సాల్ డిక్రీద్వారా భూములు తమపేర వచ్చిన, పట్టాలు కార్యాయిలు పూర్తి కాలేదు. తహసీల్దారులు స్పాట్ ఇన్‌స్పెక్షను చేసిన తరువాత పట్టాగా ట్రాన్స్‌ఫరు చేస్తామనిచెప్పి పూర్తిచేయలేదు. పంటలనభివృద్ధిచేయడానికి అప్పులు తీసుకోవాలనుకుంటున్న చాలమంది పేద రైతులకు అవకాశం దొరుకుటలేదు. కనుక, దీనిని సవరణ చేయడమో, లేక ప్రత్యేక ఆర్డరుల ద్వారా డబ్బుయిప్పించే ప్రయత్నం చేయడమో చాలా అవసిరం. అసలు పెండింగులో ఎన్ని అప్లికేషనులున్నాయి, పట్టాలు ట్రాన్సుఫరు కాని కారణంగా ఎంత మంది బెనిఫిట్ అవ్వలేదు అనే వివరాలు అసెంబ్లీముందు పెట్టి పరిశీలించి నట్లయితే బాగుంటుంది. డబ్బున్న వారికే అప్పులు యివ్వడం కాకుండా, పేద రైతులకు బెనిఫిట్ కలిగేటట్లు చేయాలని నేను మనవి చేస్తున్నాను.

*శ్రీ జి. చిన్నవెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, అన్నిపనులూ సహకార ఉద్యమం ద్వారానే సాగాలని ప్రభుత్వం ఒక వైపున చెబుతోంది. ప్రభుత్వోద్యోగుల విధానాలుమాత్రం వ్యతిరేకంగా సాగుతున్నాయి. లాండు మార్ట్‌గేజి బ్యాంక్స్ ఎప్పుడు రిజిష్టరు అవుతున్నాయో, ఎట్లా అవీతున్నాయో ఎవరికి తెలియకుండా పోతోంది. ఉరవకొండ తాలుకాలో ల్యాండు మార్ట్‌గేజి బ్యాంకు రిజిస్ట్రేషను జరుగుతోందట. ఎవరు ప్రయత్నం చేస్తున్నారో ఏమో ఎవరికి తెలియకుండా జరిగి పోతుంది. ఏపదిమందో ఎవ్వరికీ తెలియకుండా రిజిష్టరు చేయించి తామే ప్రమోటర్సుగా వుండాలని, తమ గుప్పిట్లో పెట్టుకొని వ్యవహారాలు సాగించాలని అనుకొని చేస్తున్నట్లు కనబడుతున్నది. వారిలో ఒకరికి భేదాభిప్రాయం వచ్చిందట. ఆయన మిగతా ప్రమోటర్సు ఆయనకు తెలియకుండా ఏదోచేస్తున్నారనిస్టే తీసుకువచ్చాడు. సహకార ఉద్యమం అభివృద్ధికావాలి, సేద్యం కూడ సహకార ఉద్యమంద్వారనే జరగాలి. అన్ని రంగాలలోను సహకారం వుండాలనుకొనే యీ రోజుల్లో రిజిస్ట్రారుగారు, కో-అపరేటివ్ డిపార్టుమెంటులోని ఉద్యోగులు ఏ కొద్ది మంది చేతులలోనో కీలుబొమ్మలుగా వ్యవహరించ కూడదు సామాన్య ప్రజానీకానికి తెలియకుండా, వారు ఏ కొద్ది మందితోనో మాట్లాడి రహస్యంగా షేర్

కాపిటల్ వసూలు చేసి తమ బంధువులకో, స్నేహితులలో యిచ్చుకోవడం— యీ విధంగా మొట్టమొదటలోనే మోసంతో యీ రిజిస్ట్రేషను జరుగుతుంది. ప్రమోటర్సు, ప్రసిడెంటు, సెక్రటరీ, డైరెక్టరులు—వాళ్లలో వాళ్లే వేసుకోవడం జరుగుతోంది. వారికి కావలసిన మెంబరులను చేర్చుకొని అప్పులివ్వడం జరుగుతున్నది. మోసంతో ప్రారంభమై అభివృద్ధి నిరోధకంగా తయారవుతున్నది. బంధువులకో, స్నేహితులకో మాత్రమే డబ్బు ఇస్తారు. వారు యింకా ఎక్కువ వడ్డీలకు అప్పులుఇచ్చి యింకా సంపాదించుకోడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. శ్రీ రాజగోపాలనాయుడు గారు చెప్పినట్లు పెద్దభూస్వాములకు లాభకరంగా యున్నది కాని సామాన్య రైతులు పోయి అప్పు అడిగితే ఎవరూ యివ్వడం లేదు, ఇచ్చినా, సంవత్సరానికి గాని రాదు. ఇట్లా మోసం జరుగకుండా రిజిస్ట్రేషను చేయబోయే ముందు ఒక ప్రకటన చేయాలని నేను ప్రత్యేకంగా అధ్యక్షుల ద్వారా కోరుతున్నాను. గుత్తి తాలుకాలో ఒక లాండు మార్ట్‌గేజి బ్యాంకు రిజిస్టరు చేయ బోతున్నాము, కావలసిన షేర్ ధనం కట్టి అందరూ మెంబర్సుగా చేరవచ్చునని ప్రకటన చేస్తే కొంతమంది చేరి రహస్యంగా వారిష్టం వచ్చినట్లు చేయడానికి వీలుండదు. ఇప్పుడు స్టే యిచ్చినదాని పైన, రిజిస్ట్రారు గారు వెంటనే యిటువంటి ప్రకటన చేయిస్తారను కొంటున్నాను. ఇట్లా మోసము జరగడం వల్ల మేము రెండు విధాలుగా బాధపడు తున్నాము. ఉరవకొండ సబ్ తాలుకాలో కో-అపరేటివ్ మిల్లు రిజిస్టరు అవుతూనే వున్నది. రిజిస్ట్రేషను అయింది, డైరెక్టరులు వచ్చారు. ఎవరికీ తెలియకుండా డైరెక్టరు లయ్యారు. వారిమీద ఎవ్వరికీ నమ్మకం లేకుండాపోయింది. వారికి డబ్బు యిస్తే నిలుస్తుందా, లేదా ఆనే అనుమానం కలిగింది. షేర్ కాపిటల్ వేసి, డైరెక్టరులు కూడ డబ్బు యివ్వలేదు. ఒకాయన పొరపాటున వేశాడు, అదిమాత్రం బ్యాంకు లోనే నిలబడి పోయింది. ఇప్పుడున్న డైరెక్టరులలో కొంత మంది మంచివారే వున్నా ఎవ్వరికీ వారిమీద నమ్మకం లేదు. అందువల్లవారిని తొలగించి కొత్తగా ఆర్గనైజ్ చేయడానికి ప్రయత్నం చేసి, ప్రజలకు తెలిపి, ప్రమోటర్సుగా కొత్త వారిని వేసినట్లయితే వెంటనే మిల్లు రావడానికి అవకాశం వుంటుంది. అవిధంగా చేయాలని కోరుతూ నేనింతటితో విరమిస్తున్నాను.

వి. శ్రీ సుబ్బయ్య (ఎఱ్ఱగొండపాలెం) :— అధ్యక్షా, ఇపుడు ఈ తీర్మానంలో 1,500 లక్షల రూపాయలకు గారంటీ కోరారు. కోరడం ఆవసరమే. రైతాంగానికి హెచ్చు మొత్తంలో ఋణాలు ఇవ్వడం అవసరమే. ఇది ఎంతైనా హర్షణీయమైనది. ఇచ్చిన డబ్బు ప్రభుత్వం మరల రాబట్టు కుంటుందా లేదా అనేది యోచించ వలసి ఉంది. ఇస్తున్న డబ్బు సక్రమంగా ఇవ్వవలసిన వారికి ఇస్తున్నారా; చెందవలసిన వారికే చెందుతున్నదా అనేది కూడా యోచించాలి. ఒక సారి లాండ్ మార్ట్‌గేజ్ బాంకునకు కాని క్రెడిట్ సొసైటీకి కాని ప్రశిడెంటుగా ఎన్నికైతే మరల రావడానికి వీలు లేదనేది పరిపాటి అయినది. సభ్యులను చేర్చడం అధ్యక్షుని వంతే; పుస్తకాలు అతని వద్దనే ఉంటాయి.

అతనికి కావలసిన మెంబర్లను మాత్రమే వ్యతిరేకులైన వారిని చేర్చుకోక పోవడంవల్ల ఒక్కసారి ప్రెసిడెంటుగా ఎన్నికైతే ప్రతిసారి అతడే ఎన్నిక అవుతూంటాడు. ఎలక్షన్ ఎప్పుడు జరుగుతుందో కూడా తెలియదు. ప్రెసిడెంటు ఎంత overdues ఉన్నాడో, ఎంత గుటకాయస్వాహా చేస్తున్నాడో ఇన్క్వయిరీ చేస్తే అతడు వాడుకున్న మొత్తం తేలుతుంది. సక్రమమైన పద్ధతిలో ఎన్నిక విషయం పక్షాలందరికీ తెలియచేసి పకడ్బంద్‌గా ఎన్నికలు జరిపించే పద్ధతిలో యంత్రాంగాన్ని వేయాలి. గ్రామరెడ్లనైనా తీసివేసారు కాని సహకార సంఘాల అధ్యక్షులను తీసివేయడానికి వీలు లేకుండా ఉంటున్నది. ఇవి గుత్త సంస్థలుగా మారే ప్రమాదం ఉంది. మరొక విషయం—జాప్యం. రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన అప్లికేషన్లకు కూడా ఇంకా లోన్సు రాలే దంటే ఆశ్చర్యకరమైన విషయం. మార్కాపురం లాండ్ మార్ట్‌గేజ్ బాంకు విషయమే తీసుకుంటే 1, 1½ సంవత్సరాలైనా లోన్స్ రావడం లేదు. రైతులకు అవసరాలు చాలా ఉన్నాయి. బాకీలు తీర్చుకోవడం, ఎద్దులు కొనుక్కోవడం, భూమిని reclaim చేసుకోవడం మొదలైనవి ఉన్నాయి. అప్పులను సక్రమంగా సరియైన time లో ఇవ్వకపోతే ఏ ఉద్దేశంతో ఈ బాంకులను స్థాపించామో వాటికే తిలోదకాలు ఇచ్చినట్లు అవుతుంది. అసలు ఉద్దేశాలనే చెడగొట్టే విధంగా లాండ్ మార్ట్‌గేజ్ బాంకులు తయారు కాకూడదు. మూడవ విషయం—అర్జీలు ఇచ్చినా త్రోసి పుచ్చడం, మనవారు కాకుంటే త్రోసిపుచ్చడం, అటువంటి అర్జీలు అయిదారున్నాయి. వాటిని ఇన్క్వయిరీకి పంపితే ఇన్క్వయిరీ చేసేవాడు లేడు. ఇన్క్వయిరీచేసి లోన్స్ మంజూరు చేసిన ఘటనలు లేవు. నాలుగవ విషయం ఏమిటంటే—జాయింటు పట్టాదారులకు సక్రమంగా ఋణాలు యివ్వడం లేదు. జాయింటు పట్టాదారులకు హక్కు ఉన్నంత వరకు ఇవ్వకుండా సింగల్ పట్టాదారు అయితేనే ఇస్తామనడం సరియైన వాదన కాదు. జాయింటు పట్టాదారుకు జాయింటుదారు assurance తీసుకుని తప్పకుండా ఋణాలు ఇవ్వాలి. ఆ విధంగా చట్టంలో పొందుపరచాలని కోరుతున్నాను. recovery side కూడా ఆలోచించివలసి ఉంది. ఇందుకు సంబంధించిన సెక్షన్ చాలా loose గా word అయి ఉన్నది. ఒకసారి overdues వుంటే ఇన్క్వయిరీ జరపాలి; రిజిస్ట్రార్ రావాలి. క్రెడిట్ సొసైటీ అయితే ఇక చెప్పడానికే లేదు. 12 సంవత్సరాలైన తరువాత ప్రాసిక్యూషన్‌కు పెట్టడం, కోర్టులో long overdue అని కొట్టివేయడం జరుగుతూంటుంది. సెక్షన్ 409 క్రింద పెట్టిన కేసులు చాలా వరకు నిలబడడం లేదు. 38 సెక్షన్ క్రింద ఇన్క్వయిరీ జరిపితే 12 సంవత్సరాలైన తరువాత ప్రాసిక్యూషన్ launch చేస్తే వివరాలుండవు, పుస్తకాలు ఉండవు; benefit of doubt అటువైపే వెళ్లి తప్పనిసరిగా కేసు fail అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇవ్వడం ఒక వంతు; రికవరీచేయడం మరొక వంతు. ఇది తక్కావీ లోన్సు వసూలు చేసే పద్ధతిలో ఉండ కూడదు. తక్కావీలోన్సు

తీసుకున్న పెద్దవాళ్లు కూడా ఎగగొట్టే మహానుభావులున్నారు. లోన్సు వసూలు కాక లాండ్ మార్ట్‌గేజ్ బాంకు దెబ్బతినే పరిస్థితి ఉండకూడదు. ఇచ్చిన లోన్సు సక్రమంగా అందుతున్నాయా లేదా, వాటిని తిరిగి సక్రమమైన పద్ధతిలో వసూలు చేస్తున్నారా, లేదా అనే రెండు ముఖ్యమైన అంశాలను దృష్టిలో పెట్టుకోవలసి ఉంది. వీటి ఆర్థిక పరిస్థితుల విషయమై సక్రమంగా investigate చేసి ఈ గారంటి కోరితే సబబుగా ఉంటుంది. ఇప్పుడైనా ఒక కమిటీని వేసి పూర్తిగా investigate చేయించడం మంచిదని నా అభిప్రాయం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, ఒక simple resolution ను నేను అయిదు నిముషాలు explain చేశాను. It sparked off a discussion on co-operation, Sir. బాగానే ఉంది. మొదట విశ్వనాథంగారు చెప్పిన సమాచారం నేను not later than a week వారికి సప్లై చేయించి పెడతాను. if possible, within the course of this week itself. గోపాలకృష్ణయ్యగారు ఒకటి రెండు పాయంట్లు raise చేసారు. 8 లక్షల పైచిలుకు లాభంలో 6 లక్షలు ఆంధ్రకు, లక్ష పైచిలుకు హైదరాబాదు లాండ్ మార్ట్‌గేజ్ బాంకుకు సంబంధించినది, ఇంటరెస్టు విషయంలో not exceeding 5% అన్నాము. ఇప్పుడు $4\frac{3}{4}$% ఇస్తూంటే ultimate గా borrower కు పోయే టప్పటికి 7% వరకు పడుతోంది. మధ్య సెంట్రల్ బాంకులకు ప్రైమరీ బాంకులకు $2\frac{1}{4}$% పోతుంది. కావలిసిన వారికి దొరకడం లేదనేది ఒక పాయంటు, ఆలస్యం జరుగుతోందని మరొక పాయంటు, హైదరాబాదు సిస్టమ్‌లో లాండ్ రివెన్యూ assessment మీద ఇన్ని రేట్లు అని ఇవ్వడం అన్యాయమని ఒక పాయంటు, ఒకసారి ప్రెశిడెంటుగా ఎన్నికయితే తీసివేయడానికి వీలు లేదని మరొక పాయంటు చెప్పారు. ఇంకా చాలా విషయాలున్నాయి ఇవన్నీ integrated Bill లో వస్తాయి. అది తయారైనది. It is ready. ఈ సెషన్ లో introduce చేయడానికి అవకాశం లేదు, Next session లో introduce చేసుకోవలసి వుంటుంది. వచ్చిన ప్రశిడెంటునల్లా remove చేయాలని ఎందుకనుకోవాలి, మంచివాడు వస్తే remove చేయవలసిన అవసరం ఏమిఉంది? ఇప్పుడు కొంత మంది విశ్వేశ్వరరావుగారు, వెంకటేశ్వర్లుగారు, వెంకన్నగారు వగైరాలు చెబుతూ ఎవరో భాగ్యవంతులకే పోతోంది అన్నారు, అదికూడ పొరపాటు, నాదగ్గర figures ఉన్నాయి, 1960వ సంవత్సరంలో రూ. 5,000 లు లోపు అప్పు ఇచ్చిన మొత్తం రూ. 115 లక్షలు పైచిలుకు వుంటే రూ. 5,000 లు కంటే ఎక్కువ అప్పు ఇచ్చిన మొత్తం 30 లక్షలు మాత్రమేవుంది. వారు చెప్పినట్లు ఎవరో దాల్మియాలకు ఇచ్చిందిలేదు. వారు మన దగ్గరకురారు.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు):—ఆ రూ. 115 లక్షలు ఎంతమందికి ఇచ్చారో, ఈ 30 లక్షలు ఎంతమందికి ఇచ్చారో చెబితే బాగుంటుంది.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి*:—అవన్నీ వివరాలు అనుకోండి. Less than రూ. 5000 అంటే, 5 వేలు పూర్తిగా అనుకున్నా ఇంకా తక్కువకూడా చాలా వుంటాయి. The number will be fairly big, మరొకటి కూడ మనవిచేస్తాను. Outstanding loans on 30-6-61 is about 25 lakhs. అందులో overdues 2 లక్షలు.అంటే less than $\frac{1}{2}$ % అన్నమాట.కాబట్టి working గురించి, soundness గురించి బాధపడవలసిన అవసరం లేదు. ఇంకొక మాటకూడా చెప్పినారు. సాధ్యమైంతవరకు బ్లాకుకి, కనీసం తాలూకాకి అయినా సరే ఒక Land Mortgage Bank ఉంటే బాగుంటుందని చెప్పినారు. ఇప్పటికి ఆంధ్రలో 78 banks ఉన్నాయి. తెలంగాణాలో 37 banks ఉన్నాయి. మొత్తం 115 banks ఉన్నాయి. మూడవ ప్లాను target ప్రతి తాలూకాకి ఒక bank ఉండితీరాలని, ఆంధ్రలో సుమారు 30 banks పెట్టవలసి ఉంటుంది. తెలంగాణాలో సుమారు 33 banks పెట్టవలసి ఉంటుంది. ఈ ప్రోగ్రాము తప్పకుండా undertake చేస్తున్నాం. అది fulfil చేస్తాం. Loans మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో issue చేయాలనుకుంటున్నవి. 1962-63 లో రు. 345 లక్షలు; 1963-64 లో రు. 430 లక్షలు; 1964-65 లో రు. 515 లక్షలు; 1965-66 లో రు. 600 లక్షలు; ఈ ప్రకారంగా issue చేయాలని ప్రోగ్రాం ఉన్నది. మూసీ ప్రాజెక్టు గురించి శ్రీ ధర్మభిక్షంగారు చెప్పారు. దాని గురించి రు. 25 లక్షల రూపాయలు అప్పు యివ్వాలని చెప్పారు. మొత్తం 75 లక్షల రూపాయలు అప్పు phased గా యివ్వాలని యీసంవత్సరం 25 లక్షల అప్పు యివ్వాలని అనుకున్నాం. రు. 25 లక్షల రూపాయలలో రు. 18 లక్షలు యిదివరకే అప్పు యివ్వడం జరిగింది. తక్కిన విషయాలు జనరల్‌గా కో-అపరేషనుకు సంబంధించినవి. చాల పాయింట్సు యిదివరకే integrated Bill లో cover చేసి remedies కూడా suggest చేసి తెచ్చినటువంటివి. అది సెలెక్టు కమటీకి పోయినప్పుడు సవరణలు అవసరమైతే తప్పకుండా తీసుకురావడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. కొందరికి అందడం కొందరికి అందక పోవడం సకాలంలో దొరకక పోవడం, సంవత్సర కాలంలో కాకుండా మూడునెలలలోనైనా దొరకాలనే పద్ధతి, మెంబర్లను చేర్చుకునే విషయం, యింకా అనేక విషయాలు integrated Bill లో పొందపరచ బడినవి. సెలెక్టు కమిటీకి పోయిన తరువాత చర్చ చేసుకోవచ్చు, గవర్నమెంటు 15 వందల లక్షల రూపాయల డిబెంచర్లకు Land Mortgage Bank కి గ్యారంటీ యిస్తూ ప్రతి పాదించిన తీర్మానాన్ని ఆమోదించడంలో ఎవరికీ అక్షేపణ ఉండదనుకుంటాను. బీదవారికి, సామాన్యమైన వారికి ఎక్కువగా సకాలంలో అప్పు దొరకాలనేది అందరూ అంగీకరించే అంశమే. అందుచేత ఈ తీర్మానాన్ని pass చేయవలసినదిగా కోరుతున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం*:—చిన్న మొత్తం కాదు. $4\frac{3}{4}$ % కి 7 % కి difference దాదాపు 50 % కంటె హెచ్చుగా ఉంది. అందుచేత గ్యారంటీ

యిచ్చేటప్పుడు borrow చేసిన rate కన్న 1 % కంటె హెచ్చు వసూలు చేయ కూడదని షరతు విధిస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది కష్టం, ఇది వరకే ఆలోచించాము. ఎందు కంటె 2¼ % margin, Central Mortgage Banks and Primary Mortgage Banks కు working expenses కు కావాలి. అందుచేత వారు చెప్పింది సాధ్యం కాదేమో అనుకుంటాను.

శ్రీ జి. పాపనయ్య:—Integrated Bill యీ సెషనులో ప్రవేశ పెడతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఈ sitting లో రాదు. Next sitting లో వస్తుంది.

శ్రీ జి. చినవెంకన్న:—Land Mortgage Banks ను register చేసే సందర్భంలో ఎవరికీ తెలియకుండా కొంత మందిని పెట్టుకొని రిజిస్ట్రేషన్ జరిపించడం సాగుతోంది. అటువంటివి జరుగకుండా యిక ముందు ఒక ప్రకటన చేయించి రిజిస్ట్రేషను చేయించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—ముందు notify చేయాలని వారి సలహా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Notify చేస్తూనే ఉంటారు. రూల్సు ప్రకారం చేస్తారు తప్ప చీకటిలో జరగదు. తెలుసుకోదలచుకున్నవారు తెలుసుకుంటారు. తెలుసుకోకుంటే పత్రికలలో వేసినా తెలియదు. పత్రికలలో వేసేది పాయింటు కాదు. Admission of Members కు అవకాశం ఉండాలి. ఒక వేళ reject చేస్తే appeal చేయడానికి వీలుండాలి. అది Integrated Bill లో వచ్చే విషయం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—నామినేషన్సు లేకుండా అందరికీ తెలిసేటట్లు చేసి తరువాత ఎన్నుకునేటట్లు చేస్తారా అని నాకు అడగడంలోని ఉద్దేశం.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—మొట్ట మొదట సారి నామినేట్ చేస్తారు. తరువాత ఎన్నికలు పెడతారు.

శ్రీ జి. చిన వెంకన్న:—నామినేషన్సు గురించి కాదు. ఎవరికీ తెలియ కుండా రహస్యంగా జరుగుతున్న పరిస్థితి చూస్తూనే ఉన్నాం. కనీసం తాలూ కాలో ఉండే ప్రజలకైనా తెలిసేటట్లు ఒక ప్రకటన ద్వారా లేక ఇంకొక విధంగా తెలిపే ప్రయత్నం చేస్తారా అని అడిగాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Land Mortgage Banks కి 2¾ % interest కి యిచ్చారు. అది 5 % కు enhance అయినది. Apex Banks కి డిబెంచర్లకు గ్యారంటీ యిస్తున్నారు, Land Martgage Banks పరిస్థితి sound గా ఉంటుంది. ఎందుకు మార్చవలసి వచ్చిందో తెలియదు. 5 % ఉన్నదానికి 3 % కు తగ్గించడానికి వీలులేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రభుత్వమే 4% నుండి 9¼% వరకు interest యిస్తున్నది.

*Mr. Speaker*:- The question is:

"That this Assembly recommends to the State Government that they may, under sub-section (2) of section 6 of the Andhra Pradesh Co-operative Central Land Mortgage Banks Act, 1934, increase the maximum amount of guarantee given by them in respect of the debentures issued by the Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank Limited, upto a total face value of Rs. 1,500 lakhs (Rupees fifteen hundred lakhs only) exclusive of such debentures as the Bank may from time to time redeem, such debentures being issued for periods not exceeding, in any case, 25 years from the date of issue and bearing interest at a rate not exceeding 5% per annum and subject to the condition that the Sinking Fund Accounts of the Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank shall be audited by the Accountant-General subject to recovery of the cost of audit from the Bank."

The motion was adopted.

re: ELECTION OF A MEMBER TO THE ZONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE OF THE SOUTHERN RAILWAY.

*The Minister for Buildings and Communications (Sri Mir Ahmed Ali Khan)*:—Sir, I beg to move:

"That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway expired on the 31st March, 1962 and the Committee was to be reconstituted thereafter, the Southern Railway Administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1962 to 31-3-1964, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway, the name of one Member elected by this Assembly to serve on the Committee for the above period (1-4-1962 to 31-3-1964)."

*Mr. Speaker*:—Motion moved. (Pause).

*Mr. Speaker*:—The question is:

"That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway expired on the 31st March, 1962 and the Committee was to be re-constituted thereafter, the Southern Railway administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1962 to 31-3-1964, this assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway the name of one Member Selected by the Assembly to serve on the Committee for the above period (1-4-1962 to 31-3-1964)."

The motion was adopted.

*Mr. Speaker* :—With reference to the motion of the Hon. Minister for Buildings and Communications regarding the election of one member to serve on the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway for the term of its office from 1st April, 1962 to 31st March, 1964, I fix 5 P.M. on 26-6-1962 as the time within which the nomination of the papers of the candidates for the aforesaid election should reach the Secretary, State Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, *viz.*, one, a poll will be taken on a date which will be announced in due course. The election will be by ordinary method, *i.e.*, direct election and not according to the principle of proportional representation by means of single transferable vote.

**Sri G. Bapanayya* (Nidumole):—Sir, on a point of submission- రైల్వే జోనల్ కమిటీలో ఒకరికే ప్రాతినిథ్యము వుండడము వల్ల అందరికి representation రావడము లేదు. ఇద్దరి మెంబర్ల కయినా ప్రాతినిధ్యము వుండేట్లు చూడమని ఇదివరకు అసెంబ్లీలో కోరబడింది. ఆ విషయము రైల్వే బోర్డుకు వ్రాశారా, వ్రాస్తే మరల ఇప్పుడు కూడ ఒకటే ఇవ్వడానికి కారణ మేమిటో చెపుతారూ?

*Sri Mir Ahmed Ali Khan*:—According to their constitution, they are taking from different States. We need not go deep into that now.

**Sri T. Nagi Reddy*:— The question is, as I understand from the Hon. member's suggestion, that there had been once a hope that the Government would write to them, that the membership from this Assembly should be increased to two. We should try to see that it is increased to two because we are a bigger state. Has it been done; what is the reply that we have received?

*Sri Mir Ahmed Ali Khan*:— I will look into the matter, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఇదివరకు ప్రతిపక్ష నాయకులు, ఇతరులు రైల్వే బోర్డును అడగవలసినదని కోరారు. వారికి వ్రాస్తామని ఈ house లో హామీ ఇచ్చారు. అసలు correspondance జరిగిన దా లేదా. లేక అది అంతటితోనే పోయినదా? ఏమిజరిగినదో కొంచెము చెప్పించండి.

*Mr. Speaker*:—Just at present, the Hon. Minister is not in a position to give you the information. When this comes up tomorrow or day after, the Hon. Member can have the information. The Hon. Minister will please see if there is any correspondence with the Railway in the matter.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఒక వేళ ఇదివరకు correspondence జరగకపోతే ఇకముందు అయినా membership ఇద్దరికి పెంచే అవకాశాన్ని గురించి ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:— చూస్తారు.

## Election of a Member to the Zonal Railway Users' Consultative Committe of the Central Railway.

*Sri Mir Ahmed Ali Khan* :—Sir, I beg to move:

That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Central Railway expired on the 31st March, 1962 and the Committee was to be reconstituted thereafter, the Central Railway Administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1962 to 31-3-1964, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway, the name of one member elected by this Assembly to serve on the Committee for the above period (1-4-1962 to 31-3-1964.")

*Mr. Speaker* :—Motion moved. (*Pause*)

*Mr. Speaker* :—The question is:

"That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Central Railway expired on the 31st March, 1962 and the Committee was to be reconstituted thereafter, the Central Railway Administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1962 to 31-3-1964, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway, the name of one member elected by this Assembly to serve on the Committee for the above period (1-4-1962 to 31-3-1964)."

The motion was adopted.

*Mr. Speaker* :—With reference to the motion of the Hon. Minister for Buildings and Communications regarding the electon of one member to serve on the Zonal Railway Users' Consultative Committee of the Central Railway for the term of its office from 1-4-1962 to 31-3-1964, I fix 5 P.M. on 26-6-1962 as the time within which the nomination papers of the candidates for the aforesaid election should reach the Secretary, State Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, *viz.*, one, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method—direct election and not in accordance with proportional representation by means of single transferable vote.

## Election of a Member to the Zonal Railway Users' Consultative Committee of the South Eastern Railway Administration.

*Sri Mir Ahmed Ali Kkan* :—Sir, I beg to move:

"That as the South Eastern Railway Administration have requested the State Government to communicate the names of two representatives of the Andhra Pradesh Legislature to serve (*i*) one on the Zonal Railway Users' Consultative Committee and (*ii*) one on the Regional Railway Users' Consultative committee (Nagpur) from 1-4-1962 and 1-1-1962 respectively, this Assembly do recommend to the Government to communicate to the General Manager, South

Eastern Railway, the names of members elected by this Assembly (*i*) one to serve on the Zonal Railway Users' Consultative Committee for the period from 1-4-1962 to 31-3-1964 and (*ii*) another on the Regional Railway Users' Consultative Committee (Nagpur) for the period from 1-1-1962 to 31-12-1963."

*Mr. Speaker* :—Motion moved. (*Pause*)

*Mr. Speaker* :—The question is :

"That as the South Eastern Railway Administration have requested the State Government to communicate the names of two representatives of the Andhra Pradesh Legislature to serve (*i*) one on the Zonal Railway Users' Consultative Committee and (*ii*) one on the Regional Railway Users' Consultative Committee (Nagpur) from 1-4-1962 and 1-1-1962 respectively, this Assembly do recommend to the Government to communicate to the General Manager, South Eastern Railway, the names of members elected by the Assembly (*i*) one to serve on the Zonal Railway Users' Consultative Committee for the period from 1-4-1962 to 31-3-1964 and (*ii*) another on the Regional Railway Users' Consultative Committee (Nagpur) for the period from 1-1-1962 to 31-3-1963. "

The moton was adopted.

*Mr. Speaker* :—With reference to the motion of the hon. Minister for Buildings and Communications regarding the election of two Members of this House one to the Zonal Railway Users' Consultative Committee of the South Eastern Railway for the term of its office from 1-4-1962 to 31-3-1964 and the other to serve on the Regional Railway Users' Consultative Committee (Nagpur) for the term of its office from 1-1-1962 to 31-12-1963, I fix 5 P.M. on 26-6-1962 as the time within which the nomination papers of the candidates for the aforesaid election should reach the Secretary, State Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, *viz.*, one to each Committee, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method, *i.e.*, direct election and not in accordance with proportional representation by means of single transferable vote.

ELECTION OF A MEMBER EACH TO THE DIVISIONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE FOR VIJAYAWADA AND GUNTAKAL DIVISIONS.

*Sri Mir Ahmed Ali Khan* :—Sir, I beg to move :

"That as the Southern Railway Administration have requested the Government to communicate the names of two representatives of the Andhra Pradesh Legislature, one for each division to serve on the Divisional Railway Users' Consultative Committee for Vijayawada and Guntakal Divisions reconstituted with effect from 1-1-1962 to 31-12-1963, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway the names of the Members

elected by this Assembly to serve on the two committees aforesaid for the said period."

*Mr. Speaker*:—Motion moved. (*Pause*)

*Mr. Speaker*:—The question is:

"That as the Southern Railway Administration have requested the Government to communicate the names of two representatives of the Andhra Pradesh Legislature, one for each division to serve on the Divisional Railway Users' Consultative Committee for Vijayawada and Guntakal Divisions reconstituted with effect from 1-1-1962 to 31-12-1963, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway the names of the Members elected by this Assembly to serve on the two committees aforesaid for the said period."

The motion was adopted.

*Mr. Speaker*:—With reference to the motion of the hon. Minister for Buildings and Communications regarding the election of two representatives one to serve on the Divisional Railway Users' Consutrstive Committee, Vijayawada and the other on the Divisional Railway Users' Consultative Committee, Guntakal for the term of those offices from 1-1-1962 to 31-12-1963, I fix 5 P.M. on 26-6-1962 as the time within which the nomination papers of the candidates for the aforesaid election should reach the Secretary, State Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled *viz.*, one to each committee, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method, *i.e.*, direct election and not in accordance with proportional representation by means of single transferable vote.

## ELECTION OF A MEMBER TO THE DIVISIONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE, SECUNDERABAD.

*Sri Mir Ahmed Ali Khan*:—Sir, I beg to move:

"That as the Central Railway Administration have requested the Government to communicate the name of the representative of the Andhra Pradesh Legislature to serve from 1st January, 1962 to 31st December, 1963 on the Divisional Railway Users' Consultative Committee, Secunderabad which was to be reconstituted with effect from 1st January, 1962, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway the name of one Member elected by this Assembly to serve on the Committee for the period from 1st January, 1962 to 31st December, 1963."

*Mr. Speaker*:—Motion moved. (*Pause*)

*Mr. Speaker*:—The question is:

"That as the Central Railway Administration have requested the Government to communicate the name of the representative of the Andhra Pradesh Legislature to serve from 1st January, 1962 to 31st

December, 1963 on the Divisional Railway Users' Consultative Committee, Secunderabad which was to be reconstituted with effect from 1st January, 1962 this Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway the name of one Member elected by this Assembly to serve on the Committee for the period from 1st January, 1962 to 31st December, 1963."

The motion was adopted.

*Mr. Speaker*:—With reference to the motion of the Hon. Minister for Buildings and Communications regarding the election of one person to be the Member on the Divisional Railway Users' Consultative Committee, Secunderabad for the term of its office from 1—1—1962 to 31—12—1963, I fix 5 P. M. on 26—6—62 as the time within which nomination papers of the candidates for the aforesaid election should reach the Secretary, State Legislature. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, viz., one, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method, i. e., direct election, and not in accordance with proportional representation by means of single transferable vote.

The House now stands adjourned till 8-30 a. m. tomorrow the 19th June, 1962.

(The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 19th June, 1962.)